
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 16, డిసెంబర్ 2023 | 16 పేజీలు

## బాలిక శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటుతో అవగాహన కార్యక్రమాలు



16లో... కలెక్టర్ హనుమంతు జండేగా

# పంచాయతీ ఎన్నికలు జరిగేనా?




2 లో..

**పార్లమెంట్ ఎన్నికల తరువాతే నిర్వహణకు ప్రభుత్వ యోచన**

**ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే ఎన్నికలపై దృష్టి**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** గ్రామపంచాయితీ ఎన్నికల సమరం 2024, ఫిబ్రవరిలో నిర్వహించడం సందేహంగానే ఉంది. ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించే పరిస్థితులు కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల అనంతరమే పంచాయితీ పోరుపై దృష్టిసారించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుంది. గ్రామాల్లో అప్పుడే ఎన్నికల వాతావరణం నెలకొంటుంది. ప్రభుత్వం మాత్రం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగానే ఎన్నికలు నిర్వహించే దాఖలాలు

## 30న జరిగే లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి



16లో...

హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త: డిసెంబర్ 30న జరగబోయే జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని 2వ అదనపు జిల్లా న్యాయమూర్తి అమరావతి అన్నారు. శు క్రవారం స్థానిక హుజూర్‌నగర్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహణ గురించి న్యాయవాదులు, పోలీసులు సిబ్బందితో, మీడియా మిత్రులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూపు

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌పై గంపెడు ఆశలు**

**ప్రభాతవార్త నల్లగొండ:** గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డుల జారీ లేదు. ఉన్న కార్డుల్లో పేర్ల నమోదుకు అవకాశం ఇవ్వలేదు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎదురుచూపులే మిగిలాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి కావడంతో దీంతో పేద ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.



2 లో..

## కనుమరుగవుతున్న కలప



8లో...

- పర్యాసంలో పర్యావరణం
- విచ్చలవిడిగా వెలిసిన బొగ్గు బట్టీలు
- బొగ్గుపాలవుతున్న పచ్చదనం
- మామ్ముళ్ల మత్తులో కానరాని అటవీశాఖ అధికారులు

# పంచాయితీ ఎన్నికలు జరిగేనా?

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేసిన మీదటే ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరో నాలుగు గ్యారెంటీలు పూర్తి స్థాయిలో అమలు అయిన తరువాత ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం సమాయాత్తం అవుతుంది. ఆరు గ్యారెంటీలను పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరికీ చేరేలా చేసి ఆ తరువాత జరిగే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 1తో గ్రామపంచాయితీ పాలకవర్గాల కాల పరిమితి ముగియనుంది. 2019, జనవరిలో ఎన్నికలు జరిగాయి. 2024, ఫిబ్రవరి 1తో కాలపరిమితి పూర్తి అవుతుంది. జనవరిలో ఎన్నికల ప్ర క్రియను పూర్తి చేయాల్సి ఉంది. మూడు విడతల్లో ఎన్నికలు జరుపుతామని రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటి నుండే ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిపే అవకాశం ఉంటుంది. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే ఒక వైపు పార్లమెంట్, మరో వైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తుంది. గ్రామాల్లో కూడా పార్టీని బలోపేతం చేయడంతో పాటు మెజార్టీ సర్పంచ్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్పీటీసిలు తదితర పదవులను గెలుచుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో జిల్లా స్థాయిల్లో అధికారులు మాత్రం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై దృష్టిసారించారు. ముందుగా ఎన్నికలు జరిపితే సిద్దంగా ఉండేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో బిసి, ఎస్టీ రిజర్వేషన్లు పెంచే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తుంది. ఆరు నుండి పది శాతానికి ఎస్టీ రిజర్వేషన్లను పెంచడంతో పాటు బిసిలకు కూడా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఈ క్రమంలో గ్రామపంచాయితీ ఎన్నికల సమరం సకాలంలో జరుగుతాయనేది ప్రశ్నార్ధకంగానే మిగిలింది. ఇదిలా ఉండగా 2024, మేలో లోకసభ ఎంపిల పదవీ కాలం ముగియనుంది. ఈలోపు ఆరు గ్యారెంటీలను అమలు చేసి పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లి ఆ తరువాత గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రయోజనం కలుగుతుందనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో 17 లోకసభ స్థానాలు ఉన్నాయి. మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ దృష్టిసారించింది. ఈ క్రమంలోనే పార్లమెంట్ ఎన్నికల అనంతరం గ్రామపంచాయితీ సమర ంలోకి దూకేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. గత దశాబ్ద కాలంగా రాష్ట్రంలో అధికారానికి దూరమైన కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి రాష్ట్రంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించనుంది. అంతే కాకుండా ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన వారికి కొత్తగా ఓటు హక్కు కలి ్పంచనుంది. ఈ మేరకు ధరఖాస్తులు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం పేర్కొంది. బిఎల్‌వోలకు ధరఖాస్తులు అందజేయవచ్చు. ఆన్‌లైన్ ద్వారా కూడా ధరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించారు. ఓటర్ల జాబితా సవరణ కూడా చేయనున్నారు. ఓటర్ గుర్తింపు కార్డు చిరునామా, తప్పుల సవరణకు కూడా అవకాశం ఉంది. ఫారం - 8లో ధరఖాస్తు చేసుకుంటే బిఎల్‌వోలు గ్రామాల్లో విచారణ చేసి తప్పులను సవరించనున్నారు. ఈ నెల 20 నుండి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభించనున్నారు. 2024, జనవరి 5లోగా కొత్త ధరఖాస్తుల పరిశీలన, మార్పులు, చేర్పుల అనంతరం జాబితాను తయారు చేయనున్నారు. వచ్చే జనవరి 6న ముసాయిదా జాబితా ప్రకటించనున్నారు. అభ్యంతరాలు ఉంటే వెంటనే స్వీకరించనున్నారు. వచ్చే ఫిబ్రవరి 2 వరకు జాబితాలను పరిశీలించి 8న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. ఓటర్ల జాబితాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా రూపొందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. సమీక్ష చేస్తున్నారు. విద్యా సంస్థల్లో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బూత్ స్థాయిల్లో కూడా ప్రత్యేక నమోదును చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కొత్త ఓటర్ల నమోదుకు ధరఖాస్తులు చేసుకునేందుకు ఎని ్నకల సంఘం అవకాశం ఇవ్వడంతో అధికారులు ఈ నెల 20 నుండి ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఏర్పాట్లు పూర్తిగావించుకుని సిద్దంగా ఉండేందుకు అధికారులు సమాయాత్తం అవుతున్నారు.

# కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూపు

(మొదటి పేజీ తరువాయి..)

### పేర్ల నమోదుకు అవకాశం ఇస్తే రూపాయలు 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ సేవలు:

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచి చేయూత పథకానికి శ్రీకారం చుట్టంది. అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు లేక, ఉన్న వాటిలో పేర్ల నమోదుకు అవకాశం ఇవ్వక ఆరోగ్యశ్రీ పథకానికి దూరమవుతున్నారు. తమ వద్ద ఆహారభద్రత కార్డులో పిల్లల పేర్లు నమోదు చేయాలని జిల్లా వ్యాప్తంగా 6వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. పేర్ల నమోదుకు అవకాశం ఇస్తే ఆరోగ్యశ్రీ సేవలు అందుతాయి.

### ఉచిత రేషన్‌కు వేలాది మంది దూరం:

ఆహార భద్రత కార్డులో పేరున్న సభ్యుడికి 6కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ కొనసాగుతుంది. ఇది వరకు రూపాయకు కిలో బియ్యం ఇవ్వగా కోవిడ్ ప్రభావంతో మూడు ఏండ్ల కాలం నుంచి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. కొత్త కార్డులు ఇవ్వకపోవడంతో పిల్లలు పేర్లు చేర్చుకునేందుకు అవకాశం లేక వేలాదిమంది ఉచిత బియ్యానికి దూరం అవుతున్నారు. నాలుగేండ్ల నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది.

### కొత్తవి జారీ చేస్తారని ప్రజల నమ్మకం:


పుట్టింటి నుంచి అత్తగారింటికి వచ్చిన కోడలు పేరు పుట్టిన పిల్లల పేర్లను చేర్చుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. నాలుగేండ్ల నుంచి ప్రజలకు ఎదురుచూపులు తప్పలేదు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో రేషన్ కార్డులు జారీ చేస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో ఖచ్చితంగా కొత్తవి జారీ చేస్తుందనే నమ్మకంతో ఉన్నారు. పథకాలు అన్ని ఆహారభద్రత కార్డుతోనే ముడిపడి ఉన్నాయి. జిల్లాలో 4,64,000మంది ఉన్నారు. ఏడాది క్రితం కొత్తగా దరఖాస్తు చేసుకున్న రాలేదు, ఆరోగ్యశ్రీ పథకానికి ఉచితబియ్యం పొందేందుకు దూరం అవుతున్నాం. రేషన్‌కార్డు ఉంటే మిగత పథకాలలో లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. కొత్త ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు కొత్త కార్డుల జారీ, పేర్ల నమోదు మార్పులు, చేర్పుల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.

ఇది వరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హులైన జాబితా తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఏలాంటి ఆదేశాలు రాలేదు. అధికారిక ఉత్తర్వులు రాగానే సంబందిత ప్రక్రియ చేపడుతాం. ఆహారభద్రత కార్డులు 4,64,000లు, కొత్త కార్డుకు దరఖాస్తులు ఇప్పటికి ఏమి తీసుకోలేదు. పెండింగ్‌లో ఉందని ఆసైట్ ఓపేన్ కాలేదని తెలిపారు. పేర్ల నమోదుకు దరఖాస్తులు 6వేలు వచ్చినట్లు తెలిపారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:

రెవిన్యూ, హౌసింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ, హౌసింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్న తరుణంలో ఆయన ఛాంబర్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు టిపిసిసి కార్యదర్శి ఈవి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన నూతన సీఎండి

ప్రభాతవార్త- సుబేదారి:

టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండిగా నియమితు లైన కే.వరుణ్‌రెడ్డి శుక్ర వారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మర్యాద పూర్వ కంగా కలిశారు. హనుమ కొండలోని మున్సి పల్ కమీషనర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీఎండి వరుణ్‌రెడ్డికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యం

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, డిఆర్‌డిఓ సంపత్‌రావు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిపి రవీందర్, దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి నర్సక్క తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో అందరితో పాటు కాకుండా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వారి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడో శనివారం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేసి వారి సమస్యలపై తక్షణ చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలు, ఎకనామికల్ సపోర్టు స్కీమ్‌లు ఉన్నాయని, బిజినెస్ పరంగా అవగాహన కలిగిన వారు దరఖాస్తు చేసినట్టు అయితే బిజినెస్ పరంగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. జిల్లాలో ప్రతినెల 6కోట్ల 19 లక్షలు వెచ్చించి 15వేల 424 మంది దివ్యాంగులకు పెన్షన్లు అందిస్తు న్నామ న్నారు. ముఖ్యంగా సదరం సర్టిఫికెట్ల మంజూరీలో భాగంగా ఎంజిఎంలో జరిగిన అవక తవకలపై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసు కుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ హోదాల్లో ఉద్యోగులుగా ఉన్న దివ్యాంగుల ఆత్మాభిమానం దెబ్బ తినకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా అధి కారులు, తోటి ఉద్యోగస్తులపై ఉందని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదని అసెంబ్లీ ఎలక్షనలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో వారిచే విధులు నిర్వహించడం జరిగిందని వారు చాలా నిబద్ధతో విధులు నిర్వ ర్తించా రని, అందుకు వారిని అభినందించారు. దివ్యాంగుల చట్టం 2016ను ఖచ్చితంగా అమలు చేయాలని దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి కోరారు. క్రీడల్లో గెలుపొందిన 77 మందికి సర్టిఫికెట్స్‌తో పాటు మెమెంటో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత శాఖ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లాలోని దివ్యాంగుల కమిటీ మెంబర్లు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగుతున్న విభిన్న రంగాల్లో దివ్యాంగులు

ప్రభాతవార్త- సుబేదారి:

శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని దివ్యాంగులకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించగా బహుమతులు, ప్రశంసాపత్రాల ప్రధానోత్సవం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కారనక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జీవితంలో అనేక సవాళ్లు ఎదుర వుతుంటాయని వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలన్నారు. మనో సంకల్పం ముందు శారీరక అవరోధం కానీ కాదని, సంకల్ప సిద్ధి, మనోధైర్యమే విజయం సాధించాలని పేర్కొన్నారు. దివ్యాంగులు జీవితంలో అనుకున్నది సాధించగలమనే ఆత్మస్థయిర్యంతో ఎల్లప్పుడు ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని దివ్యాంగులు వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు. పలువురు చిన్నారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పలు సినీ గీతాలకు, నృత్యాలు చేసి అందరిచేత అభినందనలు అందుకున్నారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు, దేవుళ్ల చిత్రంలోని మీ ప్రేమ కోరే చిన్నారులం, అదేవిధంగా దేవతా చిత్రంలోని వెల్లువచ్చే గోదారమ్మ తదితర సినీగీతాలకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ఇట్టి చిన్నారులకు పలు పురస్కారాలు, బహుమతులు అందించి ప్రశంసించారు.

## నేటి తరానికి వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 15:**



నేటి తరానికి స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకమని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పల్‌రెడ్డి నిర్మల అన్నారు. శుక్రవారం పాఠశాలలో వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం, స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు కృషి చేసిన గొప్ప ఆదర్శ నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్ము రామకృష్ణ, వడ్డ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లికార్జున్, కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి: మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 15:**



కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియాలోని తన కార్యాలయంలో పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన బానావత్ సాగర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల మంజూరైన 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా పెద్దవూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు 1,48,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూడా అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవినాయక్, మార్కెట్ డైరెక్టర్ పొదిల శ్రీనివాస్, చెన్ను వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవరంకు తరలివెళ్లిన మహిళలు

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 15:**

నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలిస్తే ఎర్రవరం వస్తామని హాలియా మున్సిపాలిటీ అనుముల గ్రామం 9వ వార్డు మహిళలు మొక్కుకున్నారు. ఈసందర్భంగా జైవీర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలవడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మజ్జిగపు అశోక్‌రెడ్డి, డీలర్ తక్కెళ్లపల్లి సైదులు అధ్వర్యంలో ఎర్రవరం బాల ఉగ్రనర్సింహ దేవాలయానికి మొక్కుబడి తీర్చుకోవడానికి 30 మంది 9వ వార్డు ఎస్సీ మహిళలు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో వార్డు మహిళలు డీలర్ సైదులు, యడవల్లి రంజిత్, గంపల సత్యనారి, సింగారపు నగేష్, పోలే మధుసూదన్, సింగారపు కోటేష్, శ్రీనయ్య, తక్కెళ్లపల్లి సైదులు, పోలే లింగయ్య, నరేష్, పిల్లి మహేష్, రాంబాబు, పాపయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాసులు మరణం పట్ల మున్సిపల్ చైర్మన్ రాజు దిగ్భ్రాంతి

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన పాశం శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు దిగ్భ్రాంతి తిని వ్యక్తం చేశారు. శుక్రవారం మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రభుత్వ పరంగా మృ తుని కుటుంబాన్ని ఆదుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ పాశం సంజయ్‌బాబు తదితరులున్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వివాహాలు చేసిన ఆడ బిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ పథకం కింద మంజూరు చేసిన చెక్కులను శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు లబ్ది దారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ సందీప్, ఎఆర్‌లు బాణాల రాంరెడ్డి, సుధాకర్‌రావు, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీ, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సుల్తాన్ రాజు, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణ తదితరులున్నారు.

## డి.నాగారంలో 'దివీస్' స్కూల్ బ్యాగుల పంపిణీ

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం డి.నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో రూ. 92 వేలతో సమకూర్చిన స్కూల్ బ్యాగులు, షూజ్‌లను శుక్రవారం పాఠశాలలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో సర్పంచు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని, దీన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## ఆలేరు ఎమ్మెల్యేను కలిసిన బిసి సంక్షేమ సంఘం నాయకులు

**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీళ్ల జంగయ్య, కురుమ యువ చైతన్య సమితి మండల కార్యదర్శి కోడూరు అశోక్, కోడూరు బీరయ్య తదితరులున్నారు.

## సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చౌటుప్పల్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**



సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైంను అరికట్టడం కోసం, మహిళలకు రక్షణ కల్పించాలన్న లక్ష్యంతోనే పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ కోరారు. లక్కారంలోని మోడల్ స్కూల్‌లో షీ టీం, మహిళల రక్షణ, 100, సైబర్ క్రైం తదితర అంశాలపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులకు ఓటిపి తదితర వ్యక్తిగత బ్యాంకుల వివరాలను తెలియపర్చారాదన్నారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప, షీ టీం ప్రతినిధులు తదితరులున్నారు.

## సామూహిక అక్షరాభ్యాస, అన్నప్రాశన కార్యక్రమాలు

**మర్రిగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నామాపురం, కొట్టాల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, హ్యాండ్ వాష్ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అక్షరాలు దిద్దించి అన్నప్రాసన చేశారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు సౌజన్య, మంగమ్మ, రజిత, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

## భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు

**మునగాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**తెలుగు వారి కోసం పోరాడిన మహనుభావుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు అని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం స్థానిక రచ్చబండ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ఆమరణ నిరాహార దీక్ష, వారి త్యాగం మరువులేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాపర్తి మణికంఠకుమార్, చక్కా కిశోర్, ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, కందిబండ మంగేష్, గన్నవరపు వెంకన్న, బోనాల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదపు అంచుల్లో ప్రయాణాలు



***మునగాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త***

ప్రమాదపు అంచుల్లో వాహనదారులు ప్రయాణాలు సాగిస్తున్న సంఘటన మండల పరిధిలోని ఆకుపాములలో చోటుచేసుకుంటుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఆకుపాములలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు తరుచూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తించి ఆకుపాములలో బ్లాక్‌స్పాట్‌లను గుర్తించారు. ప్రమాదాలు జరిగే తీరుపై కారణాలకనుగుణంగా జాతీయ రహదారి నుండి ఆకుపాముల గ్రామంలోకి వెళ్లే దారిని మూసివేయడం జరిగింది. దీంతో ప్రయాణీకులు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కోమరబండ బైపాస్ నుండి నిత్యం ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిసినప్పటికీ ద్విచక్రవాహనదారులు, ఆటోలు వాహనాలను రాంగ్‌రూట్‌లో వెళ్తూ పలు ప్రమాదాలకు గురవుతున్నారు. గ్రామంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపైనే మూడు కిలోమీటర్ల దూరం మేరకు ఎదురుగా ప్రయాణిస్తున్నప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇది ఇలాగే కొనసాగితే బ్లాక్ స్పాట్‌గా గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా ప్రయోజనం ఉండదన్నారు. జాతీయ రహదారిపై ఎదురుగా వాహనాలు రాకుండా అరికట్టాలని పలువురు వాహనదారులు లబోదిబో అంటున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలతో సక్రమ మార్గంలో వచ్చిన వాహనా లకు ప్రమాదాలు తప్పడం లేదు. ఇప్పటికైనా రహదారిపై పర్యవేక్షణ సారించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం ఆదర్శనీయం

***కోదాడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త***

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆర్య వైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణ రావు ఆధ్వర్యంలో కోదాడలోని పాత మండల పరిషత్ కార్యాలయం, ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. న్యాయమైన హక్కుల కోసం ఆత్మబలిదానం చేసిన మహ యుడు పొట్టి శ్రీరాములు అని వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, గరిణె కోటేశ్వరరావు, గరిణె శ్రీధర్, ఒరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ, తెల్లాకుల వెంకటేశ్వర్లు, పందిరి సత్యనారాయణ, యాదా సుధాకర్, పబ్బా గీత, హుస్సేన్‌రావు, బండారు శ్రీను, సాయి చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల ఆర్థిక సహాయం

***నడిగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త***



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన గుంజ యల్లయ్య తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు ముందుకొచ్చి శుక్రవారం భాదితుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 11,500 అందజేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నందున ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుండడంతో స్పందించిన ఉద్యోగులు ఆర్ధ్ధిక సహాయం అందజేసి మానవతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నాగరాజు, నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో జీరో టికెట్ జారీ

***నడిగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త***

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బసు ్సల్లో ఈ నెల 9 నుండి ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. వార ం రోజులుగా ఎలాంటి గుర్తింపు కార్డు చూయించకపోయినప్పటికీ ప్రభుత్వం వారి ప్రయాణానికి అనుమతించింది. శుక్రవారం నుండి మహిళలకు జీరో టికెట్ జారీ చేయడం ప్రారంభించారు. ఈ పథకంతో ఆర్టీసీ నష్టపోయి ఆదాయాన్ని ప్రభుత ్వ ం రీఎంబర్స్‌మెంట్ చేయడం ద్వారా సమకూర్చుకోవచ్చు. దీంతో ప్రతి నెలా ఎంత మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారో ఆర్టీసి ఎంత ఆదాయాన్ని కోల్పోతుంది తదితర వివరాలను తెలుసుకోవాలంటే టిక్కెట్లు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలోనే జీరో టికెట్ జారీ చేసే ప్రక్రియను ప్రారంభించారు. మహాలక్ష్మి పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. మహిళలు బస్సుల్లో ప్రయాణించేటప్పుడు ఆధార్, ఓటర్ కార్డు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుంది. జీరాక్స్ ప్రతులను చూపించినా సరిపోతుందని అధికారులు పేర్కొంటున్నారు. గుర్తింపు కార్డులు చూపిస్తేనే జీరో టికెట్‌ను జారీ చేస్తున్నారు.

## సంపద వనాలను పరిశీలించిన ఎంపిపి యలకా బిందు

***మునగాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త***



మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామంలో సంపద వనాల మొక్కలను శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షురాలు యలకా బిందు నరేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపద వనాల మొక్కల పెంపకంలో అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత ్త మొక్కలను నాటాలన్నారు. ఆమె వెంట ఎంపిడివో వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యలక్ష్మి భోజన కార్యక్రమం

***మర్రిగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త***

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు, మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో భాగంగా మహిళలకు భోజనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

***నడిగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త***



మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర ్వహించారు. మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ పలువురు నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. నిరహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు జలీల్, పుల్లయ్యచౌదరి, వెంకటేష్, గోవర్ధన్, సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి

***నడిగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త***

కొత్త రేషన్ కార్డులకు ఎంతో మంది ధరఖాస్తులు చేసుకుని ఎదురు చూస్తున్నందున ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని భారతీయ జనతా పార్టీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు. ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే రేషన్ కార్డులు అవసరమన్నారు. కార్డులు లేకపోవడంతో ఎంతో మంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారన్నారు. పేదలు రేషన్ బియ్యం పొందలేక అవస్థలు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

## ముగిసిన కార్మికుల శిక్షణ

***నడిగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త***

మండలంలోని సిరిపురం గ్రామంలో న్యాక్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు 15 రోజులుగా ఇస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భ ంగా ట్రైనీ టీచర్ కరుణసాగర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆధునిక నైపుణ్యతతో కూడిన భవనాలను నిర్మించాలన్నారు. శిక్షణ పొందిన కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటల సాగుపై అవగాహన

***కోదాడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త***



నీటి లభ్యత తక్కువగా ఉన్న చోట రైతులు మెట్ట పంటలు సాగు చేసుకోవాలని కోదాడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వాసు రైతులకు సూచించారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్య క్రమాలను నిర్వహించారు. ఆయిల్‌ఫామ్, వరి నారుమడిపై రైతులకు అవగాహన కల్పించారు. గుడిబండ గ్రామంలో మొక్క జొన్న పంట వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ మండల వ్యవసాయ విస్తరణాధికారి పాలెం రజిని, వ్యవసాయ విస్తరణాధికారులు మహేష్, సల్మా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ధనుర్మాస ఉత్సవాలు

## - ముస్తాబైన దేవాలయాలు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త*

పవిత్ర మార్గశిర మాసం ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించేందుకు వైష్ణవ దేవాలయాల్లో ఆలయ కార్యనిర్వహణ అధికారులు,అభివృద్ధి కమిటిసభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామిదేవాలయం,అభయాంజనేయస్వామి దేవాలయం, సరస్వతి దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ప్రతిరోజు ప్రాతఃకాలం ఉదయం ప్రారంభమై ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించనున్నారు. ధనుర్మా స ఉత్సవాలు డిసెంబర్ 17వతేదీ ఆదివారం నుండి ప్రారంభమై జనవరి 16వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సుప్రభాతం, ప్రాతః కాలార్చన,భక్తుల గోత్రనామాలతో విష్ణు సహస్ర నామార్చనలు, తిరుప్పావై సేవాకాలం పూజలునిర్వహించనున్నారు. ధనుర్మాస ప్రత్యేక పూజాకార్యక్రమాలు17వతేదీ ఆదివారంనుండి ప్రారంభమై 23వ తేది వైకుంఠ ఏకాదశిపూజలు,30వ తేదీ ఉత్సవమూర్తులకు గజవాహనసేవ,జనవరి 9వ తేదీ శోభాయాత్ర,12వ తేది కూడార్రై ఉత్సవం, 13వ తేది ఉత్సవ మూర్తులకు శేషవాహనసేవ, 14వ తేది శ్రీగోదారంగ నాథస్వామివార్ల కళ్యాణ మహోత్సవం, 15వ తేది గోదామాతకు పల్లకీసేవ, ఊరసేవ, 16వ తేది పవళింపు సేవతో ధనుర్మాస ఉత్సవాలు ముగు స్తాయని శ్రీవేణుగోపాల సీతా రామచంద్రస్వామిదేవాలయ ఈవో గుజ్జు ల కొండారెడ్డి తెలిపారు.



## వాసవి క్లబ్ అధ్వర్యంలో ప్యాన్లు, లైట్లు, నోట్‌పుస్తకాల పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15:*



పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అనుముల మండలం రామడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వాసవి క్లబ్ అధ్వర్యంలో ప్యాన్లు, లైట్లు, విద్యార్థులకు నోట్ పుస్తకాలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మధుసూదన్‌కు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు వాసవి క్లబ్ వారు పొట్టి శ్రీరాములు గొప్పతనం గురించి తెలియజేసి మునుముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ శోభన్‌బాబు, ప్రొగ్రాం చైర్మన్ కొత్తమాస్ శ్రీనివాస్, ప్రెసిడెంట్ బచ్చు సతీష్, అరవింద్, శ్రీధర్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ మారం అనిత, సెక్రటరీ నీలా ఉషారాణి, ట్రెజరరీ వీరమళ్ల కళావతి, క్లబ్ సభ్యులు మారం రవీందర్, గార్లపాటి శోభ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన తహసీల్దార్

రుద్రంగి ప్రభాతవార్త:



కేజీబీవీ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని స్థానిక తహసీల్దార్ శ్రీలత అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను తహసీల్దార్ శ్రీలత తనిఖీ చేసి విద్యా బోధన, భోజన మెనూ, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి సూచించారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలోని భోజన మెనూ సరిగా అమలు చేయాలన్నారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలోకి మగవారిని అనుమతించకూడదని పాఠశాల ఆవరణలో ఎవరైనా అపరిచితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థుల పట్ల పత్ర్యేక శ్రద్ధ చూపాలని పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నవీన్, ప్రత్యేక అధికారి మంకు వనితలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబును తెలంగాణ అంబేద్కర్ సచివాలయంలో ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిగా నియమితులై బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌బాబుకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సత్కరించి, అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. కలిసిన వారిలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కొలిపాక శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరుసం రవీందర్, ఇటిక్యాల రమేష్, నారోజు రమేష్, బగ్గని రాజేశం తదితరులున్నారు.

## వాట్సప్ స్పందన భాదిత కుటుంబానికి అండగా నిలిచిన పోలు రాము రమేష్

తిమ్మాపూర్.ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన నడిగొట్టు కనకయ్య కూతురు నడిగొట్టు స్వరూప అనారోగ్యంతో మృతి చెందిన విషయం వాట్సాప్ ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము -రమేష్ మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి .వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతితెలిపి ఆపద సమయంలో అండగా ఉండాలని మృతుని కుటుంబసభ్యులకు రూ..5000ఆర్థిక సహాయం అందించారు.గ్రామస్థులు అంతా నా కుటుంబసభ్యులే,ఎవరికి ఆపద వచ్చినా అండాగా ఉంటానిని తెలిపారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా నేనుంటా

### - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని ప్రతీ బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా నేనుంటానని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం రాఘవాపూర్‌లోని బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, ఈ రోజు ఓటమి రేపు గెలుపునకు నాంది అని, ప్రతీ కార్యకర్త అధైర్యపడకుండా ముందుకు సాగాలని, ప్రతీ కార్యకర్తకు అండగా నేనున్నానంటూ భరోసానందించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఎప్పుడూ వెన్నుదన్నుగా ఉండి, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, బాలాజీ రావు, బండారి శ్రీనివాస్ తదితరులున్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

*నూతనకల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్, దిర్శనపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ గుర్రం సత్యనారాయణల ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని శాసనసభ్యులు సామేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, పాండవుల లింగన్న ఎర్రపహాడ్ నాయకులు జలగం యోగనందం, పసుల వెంకన్న, లింగయ్య, లింగాల సత్తయ్య, పసుల సుధాకర్, అనంతుల వెంకన్న, చిర్ర శ్రీనాథ్, ముత్యం రవి, పసుల రవి, లింగాల పద్మారాములుగౌడ్, లింగాల సతీస్, అవిలేని రాజురెడ్డి, ఎం. జనార్దన్, ఇరుగు శ్రీను, లక్ష్మణ్, దిర్శనపల్లి నాయకులు గుర్రం సంపత్‌రెడ్డి, గంట నరేష్, రామకృష్ణ, మదుకర్, అశోక్, మల్సూర్, వెంకన్న పెద్ద మల్సూర్, మధుసుదన్, జలందర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, సోమ్లా, నరేష్, పరుశురాం, మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్‌యుఐ మండల కోఆర్డినేటర్ మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విఫ్‌ల ఎంపిక పట్ల బుర్ర శ్రీనివాస్‌గౌడ్ హర్షం

*మోత్కూర్ ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విఫ్‌లుగా ఆలేరు, వేములవాడ ధర్మపూరి, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి బీర్ల ఐలయ్య, అది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్, రామచందర్ నాయక్‌లకు అవకాశం కల్పించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేసే మంత్రి వర్గం విస్తరణ కార్పొరేషన్ పదవులలో జనాభా దామాషా ప్రకారం భర్తీ చేయాలని కోరారు.

## ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొని వ్యక్తి మృతి

నల్లగొండ అర్బన్,డిసెంబర్ 15, (ప్రభాతవార్త):



ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనక నుండి ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం నల్లగొండలో చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 14వ తేది రాత్రి సుమారు 8 గంటల నుండి 10గంటలకు మృతుడు సంగని ఉమేష్(28) వృత్తి ఏరియాసేల్స్ మేనేజర్ ఓజో అగ్రి కేర్ ప్రైవేట్ లిమిటెడ్ నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో పనిచేస్తున్నాడని అదే క్రమంలో కంపెనీ పని నిమిత్తం నల్లగొండ నుండి సూర్యాపేటకు వెళ్ళే మార్గమధ్యలో పానగల్లు చెరువు కట్ట సమీపంలో తాను ప్రయాణిస్తున్న కారు ఎదురుగల ట్రాక్టర్ వెనుక నుంచి ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వెంటనే 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మృతుని సొంతూరు సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల గ్రామము తెలిపారు. దీని విషయంలో మృతుని తండ్రి సంగని మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రహదారిపై మురుగు నీటిని తొలగించండి - కొమ్ము యాదయ్య

నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త

నిత్యం రద్దీగా ఉండే పట్టణం మురుగు నీరుతో పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందులు కలిగిస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య అన్నారు. అనుభవం లేని గుత్తేదారునితో రహదారి పనులు ముందుకు సాగకనే ఈ పరిస్థితి దాప రించిందని అందువల్లనే నార్కట్‌పల్లి పట్టణంలోని నల్లగొండ ఎక్స్ రోడ్డు నందు మురుగు నీరు ప్రవహించడంతో పాదచారులు నానా ఇబ్బందు లకు గురవుతున్నారని, అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకుని పరిస్థితిని చక్కబెట్టాలని గురువారం ఒక పత్రికా ప్రకటనలో అధికారులను కోరారు.

## మృతుడి కుటుంబానికి జెడ్పీటిసి ఆర్థిక సహాయం

నాంపల్లి,15డిసెంబర్,(ప్రభాతవార్త):

మండలంలోని నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన ఆక నరసింహా అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం మృతుడి నివాసానికి చేరుకుని పార్థీవదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫర్ ,మాజి సర్పంచ్ కోన్‌రెడ్డి రామస్వామి, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 15 (ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సమిత అయ్యప్పస్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిమ్మల నర్సింహగౌడ్- అండాలు దంపతుల కుమారుడు రాజేష్‌గౌడ్-పావని దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌వి ప్రసాద్ గురుస్వామి, గురు స్వాములు బొబ్బి ళ్ళ మురళి, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, శ్రీశైలం, మలిగె శ్రీను, సుక్క సుదర్శన్, బొడ్డు రాజేందర్, రాజేష్, పెద్దగోని రమేష్ తదితరులున్నారు.

## ఎంఎల్ఏను కలిసిన వార్డు కౌన్సిలర్

చిట్యాల, డిసెంబర్ 15, (ప్రభాతవార్త):



నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను హైదరాబాద్‌లో చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ జడల పూలమ్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్‌లు కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పే బ్యాక్ టు ద సొసైటీకి నిజమైన నిర్వచనం జ్ఞానాన్ని పంచడం





నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త

"క్రమశిక్షణ, స్వీయ అవగాహనతో నే విజయం – "మిషన్" వ్యవస్థాపకులు ఏడుకొండలుస్వీయ అవగాహనతో క్రమశిక్షణ, దక్షతలతో ముందుకు సాగాలని "మిషన్" వ్యవస్థాపకులు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సి.ఐ ఏడుకొండలు అన్నారు. గురువారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం కాంపిటీటివ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "కెరీర్ డెవలప్మెంట్ అండ్ స్ట్రెస్ మేనేజ్మెంట్" అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని విశ్వవిద్యాలయ పట్టాతో పాటుగా ఉద్యోగం సైతం సాధించవచ్చని అన్నారు. పేదరికం , అవిద్య, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు న్యూనత భావాలను వదిలి జీవిత పాఠాలను పునాదులుగా మార్చి ఎదగాలని సూచించారు. కేవలం డిగ్రీ పట్టభద్రుడైన తాను ఎదిగి "మిషన్" అనే సంస్థ ఏర్పాటు క్రమాన్ని విద్యార్థులకు వివరించారు. స్వచ్ఛం దంగా విద్యార్థులకు శిక్షణను నల్లగొండ నుండి మొదలు పెట్టి నేడు నాగర కర్నూల్ కేంద్రంగా ఆన్లైన్ ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల వేలాది మంది విద్యార్థులు లబ్ధిపొందినట్లు ఆయన వివ రించారు. అన్ని సేవల్లోకెల్లా జ్ఞానాన్ని అందించడం శ్రేష్టమని, పే బ్యాక్ టు ద సొసైటీకి నిజమైన నిర్వచనం అని అన్నారు. విద్యార్థులు తమ వ్యయ ప్రయాసలకోర్చి త్యాగధనులైన తల్లిదండ్రులకు జవాబుదారీగా వారి సుఖ సంతోషాల కొరకు పాటుపడాలన్నారు. సమాజ శ్రేయస్సు, నిజమైన సంతోషం ఇతరులకు సహాయపడటంలోనే ఉందని, ఒత్తిడిని సైతం జయించుటకు ఇదే సరైన మార్గమని అన్నారు. రాబోవు రోజులలో లలలల్ల క్రమం తప్పకుండా విశ్వ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు తన వంతు సహాయాన్ని అందించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్ డా॥రమేశ్ దోమల, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, జ్యోతి, డా॥రమేశ్, డా॥భిక్షమయ్య తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నల్లగొండ కలెక్టరేట్‌లో జర్నలిస్టుల అక్రమాలపై విచారణ

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 15,(ప్రభాతవార్త):

బిఆర్ఎస్ ప్రభుత్వంలో 59 జీవోను అడ్డం పెట్టుకొని ఇరిగేషన్ శాఖకు సంబంధించిన సుమారు 3వేల గజాలు అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఎనిమిది మంది జర్నలిస్టులపై 16వ తేది ఉదయం కలెక్టరేట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహిస్తున్నట్లు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తెలిపారు. గత నెల రోజుల క్రితమే జీవో 59కింద విచారణ నిర్వహించాల్సిన ఉండగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడ్డాయి. ఏ అర్హతతో ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని ఏడుగురు జర్నలిస్టులు, మరొక జర్నలిస్టు బినామికి నోటీలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఈనెల 16న నిర్వహించనున్న విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించినట్లు తెలిసింది. నోటీసులు అందుకున్నవారిలో 1.ముప్ప రేవన్‌రెడ్డి (టివి 9ఉమ్మడి నల్లగొండజిల్లా స్టాఫ్‌రిపోర్టర్), 2.బూర రాములగౌడ్ ( టి న్యూస్ ఉమ్మడినల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్), 3. బోయ పల్లి రమేష్‌గౌడ్ ( ఆర్‌టివి యూట్యూబ్ చానెల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్), 4. మర్రి మహేందర్‌రెడ్డి (నమస్తే తెలంగాణ బ్యూరో), 5. మారబోయిన మధుసూధన్ (ఆంధ్రజ్యోతి బ్యూరో), 6 పసుపులేటి కిరణ్‌కుమార్( వెలుగు బ్యూరో), 7, నారబోయిన (క్రాంతి ( యూట్యూబ్ ఛానెల్), 8. మామిల్ల రామాజుల రెడ్డి (ఓ ప్రధాన పత్రిక బినామీ )

## మడేల్ మాచిదేవ గుడి నిర్మాణానికి భూమి పూజ

చింతపల్లి (ప్రభాతవార్త):

చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామంలో శివమాది రజక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రజకుల కులదైవమైన శ్రీ మడేల్ మాచిదేవ గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, గ్రామ సర్పంచి ఉజ్జిని విద్యాసాగర్ రావులు హాజరైనారు. శ్రీ మడేల్ మాచిదేవ గుడి నిర్మా ణం రజక కులసంఘాల సహాయంతో పనులు ప్రారంభించామని, త్వరలోనే గుడి నిర్మాణం పూర్తి చేస్తామని రజక సంఘం నాయకులు అన్నారు. దాతలు సహకరించి గుడి నిర్మాణంలో భాగ్యస్వాములు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంబాల గిరి, మాజీ సర్పంచ్ నరేంద్ర రావు, అంజల్ రావు, సంతురావు, దేవేందర్‌రావు, గుణమునీ జంగయ్య, నాగమల్ల



గిరి, తడకమల్ల శీను, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, రహీం, మస్తాన్, రజక సంఘం అధ్యక్షుడు, పగిళ్ల సాగర్, ప్రధాన కార్యదర్శి భూత రాజు యాదయ్య, కమిటీ సభ్యులు భూజారాత్ గణేష్, సత్య నారాయయణ, లింగం, గోవర్ధన్, నారయ్య, సోమయ్య, యాదయ్య, గిరి లాలయ్య, రామకృష్ణ, సుక్కమ్మ, విష్ణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ దేశవ్యాప్త సమ్మె

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 15,(ప్రభాతవార్త):

ఈనెల 20న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ దేశ వ్యాప్తంగా ఒక రోజు సమ్మెను విజయవంతం చేయాలని టియంయస్ఆర్‌యు నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం 20న నిర్వహించనున్న ఒక రోజు సమ్మెను వియవంతం చేయాలని నల్లగొండ పట్టణంలో మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ (సిఐటియు) బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయ కులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ను పునరుద్ధరించి కాపాడాలని కోరారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిన్‌కు చట్టబద్ధమైన పని విధానాలను రూపొందించాలన్నారు. మందులు, మందుల పరికరాలపై ఉన్న జిఎస్‌టిని తొలగించాలన్నారు. మందుల ధరలు తగ్గించాలని డేటా గోప్యతను కాపాడాలని యాజమాన్యాలకు అమ్మకాల ఒత్తిడి గురించి మెడికల్ రిప్రజెంటేటీవ్స్‌ను వేధించవద్దు, బలి చేయవద్దు. కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోకపోతే ఈ ఒక్క రోజు సమ్మెతో ఆపకుండా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కౌన్సిల్ కోర్ కమిటి మెంబర్ సోమా, స్వామీ, జిల్లా అధ్యక్షులు నిరంజన్, కార్యదర్శిరవికుమార్, రావుల కోశాధికారి పోలా రమేష్ ఉపాధ్యక్షులు మహేష్, ఉపకార్యదర్శి జీవన్ మరియు కార్యవర్గ సభ్యులు రాంబాబు, ముకేష్, శ్రీను, శ్రవణ్, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు బంగారు పల్లెంలో ఆర్థిక వనరులను అప్పగించాం

**-ఆర్‌బిఐ నివేదిక చూడండి..**

**- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని ఆర్థిక వనరుల అభివృద్ధిలో దేశంలోనే రెండోవ స్థానంలో నిలిచిందని, 10ఏళ్ల కాలంలో కేసిఆర్ ప్రభుత్వం ఎంతో శ్రమించి, సాధించిన ప్రగతి అని, దానికి నిలువెత్తు దర్పణం ఆర్‌బిఐ నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వ నిపుణులు చదివి.. చూడండి అని రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలోని ఆర్థిక వనరులను బంగారు పల్లెంలో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక వనరులలో రెండోవ స్థానంలో నిలిచిందని, ఆ వనరులను రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకుని, ప్రజలకు మంచి పరిపాలన అందించాలని, కోరుకుంటున్నామని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఆర్థిక వనరుల కన్న తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి సాదించాము అని చెప్పుకునే గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తమిళ నాడు, కేరళ వంటి అనేక రాష్ట్రాల కన్న తెలంగాణ ఆర్థిక వన రుల సాధనలో దేశం లోనే రెండోవ స్థానంలో నిలిచిందని,



మొదటి స్థానంలో హర్యానా రాష్ట్రం ఉండగా, తెలంగాణ రెండోవ స్థానంలో నిలిచినట్లు, దేశంలోని 28 రాష్ట్రాల ఆర్థిక వనరుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ఆర్‌బిఐ చేసిన విశ్లేషణను విడుదల చేసిందని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదిక ప్రకారంగా సొంతంగా ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 84.02 శాతంతో రెండోవ స్థానంలో నిలిచిందన్నారు. ఒక్క వ్యవసాయ రంగంలోనే నాలుగు వందల శాతం వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, దీనితో రాష్ట్ర ఆదాయం మరింత పెరిగిందన్నారు. వరి, మొక్కజోన్న, పత్తి, ఇతర పప్పు దినుసులు భారీ ఎత్తున తెలంగాణ రైతాంగం పండించడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరగడానికి దోహదపడిందని వినోద్‌కుమార్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్, నీటి సౌకర్యం నిరంతరం ఉండడం ద్వారా వ్యవసాయ

ఉత్పత్తులు ఆశించిన స్థాయికంటే ఎక్కువ శాతం దిగుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో నిరంతరంగా 24గంటల విద్యుత్ సరఫరా వల్ల మూడు షిఫ్ట్‌లలో పరిశ్రమలు పనిచేయడం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటి రంగంలోని పరిశ్రమలలో ఎంతో పురోగతిని సాధించామని, తద్వారా రాష్ట్ర ఆదాయం బాగా పెరగడానికి ఈ రంగం దోహదపడిందన్నారు. 2014లో రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 7.778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉండగా, నేడు తెలంగాణ రాష్ట్రంలో 26వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ప్రజాస్వామ్య పరిపాలన అందించిందని వినోద్‌కుమార్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ప్రజలకు మంచి పనులు చేసి, దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని దానికి తమ వంతుగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సంపూర్ణ సహకారాలు అందిస్తామని మాజీ ఎంపి వినోద్‌కుమార్ స్పష్టం చేసారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:




జమ్మికుంట మండలం గంఢ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కుడిసియ పర్యవేక్షణలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గురుకుల పాఠశాలలోని 300 మంది విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, కండ్ల కలక వ్యాధీ, సీజనల్ డిసిజెస్, డ్రై డే మీద అవగాహన విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఆరోగ్య వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ఫర్హాన్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, సూపర్‌వైజర్ స్వరూప, ఆరోగ్యశాఖ సిబ్బంది మణెమ్మ, రామకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.1లక్ష విరాళం అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రంలోని శ్రీపోతూలూరి వీరేబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి మానకొండూర్ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్ సోదరి సాయిశివాని జ్ఞాపకార్థం, సాయిశివాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1,00,016 రూపాయలను సర్పంచ్ పృథ్వీరాజ్ తల్లిదండ్రులు పద్మారాణియాదగిరి శనివారం దేవాలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. సాయిశివాని ఫౌండేషన్ చైర్మన్ పద్మారాణియాదగిరిని దేవాలయ కమిటీ సభ్యులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. విరాళంగా అందజేసిన నగదును దేవాలయ అభివృద్ధికి వినియోగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్రహ్మయ్య, కటుకోజ్వల శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, ప్రేమ్, నందగిరి నాగాంజనేయులు, నందగిరి బలరాం, నందగిరి రాజేందర్, శానగొండ ఆంజనేయులు, వనపర్తి వీరబ్రహ్మం, శ్రీరామోజు వెంకటసిద్ధార్థచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా ఆపాలని తహశీల్దార్ కు ఫిర్యాదు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం రెండవ వార్డులో 87 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి పెన్సింగ్ బౌండరీ నిర్మాణం చేస్తున్నారని అట్టి నిర్మాణాన్ని ఆపాలని జమ్మికుంట మండల తహశీల్ధార్ రజని కి 2వ వార్డు కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి కి ఫిర్యాదు చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన కటంగూరి శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి తన రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి అందులో తనకు అనుకూలంగా పెన్సింగ్ బౌండరీ నిర్మాణం చేస్తున్నాడని రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమ పెన్సింగ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

## కాంగ్రెస్ నాయకులు సంబరాలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ప్రభుత్వ విప్ నియమించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడళిలో టపాకాయాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, ఏడూమోటలపల్లి సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం అనీల్ గౌడ్, నాయకులు ఆకుల విష్ణు, కడారి తిరుపతి, గంఢ్ర వెంకట్ రావు, చెట్ల కిషన్, కొండ మధుసూధన్ రెడ్డి, లైశెట్టి తిరుపతి, నాంపెల్లి, జీల రాకేష్ యాదవ్, కుంచె రాజేంధర్, మెతుకు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను అడ్డుకున్న వీణవంక గ్రామస్థులు..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కొండపాక, మల్లారెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాల మానేరు నది ప్రభుత్వ ఇసుక రీచుల నుండి నిత్యం వందలాది లారీలు వీణవంక మండల కేంద్రం నుండి రూట్ మ్యాప్ లేకున్నా వీణవంక నుండి హైదరాబాద్, సిద్ధిపేట, వరంగల్ ప్రాంతాలకు తరలిపోతుండడంతో రోడ్లు ధ్వంసంతో పాటు దుమ్ము, దూలీతో ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు హెచ్చరించిన శుక్రవారం ఇదే దారీ నుండి వెళ్తున్న లారీలను అడ్డుకుని ధర్నా, రాస్తారోకో కి దిగారు. దీంతో సమాచారం అందుకున్న ఎస్ఐ ఆసిఫ్ ధర్నా స్ధలానికి చేరుకుని ఇసుక కాంట్రాక్టర్లతో దుమ్ము నివారణతో పాటు రోడ్లు మరమ్మత్తులపై మాట్లాడి గ్రామస్థులతో ధర్నా విరమింపజేశారు.

## నెల్లూరు దర్గాలో మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి అభిమాని

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిమాని మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన కొండ్ర రాంబాబు నెల్తూరు దర్గాలో మొక్కుకున్నారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వా దంతో ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ భారీ మెజార్టీతో గెలుపొందగా శనివారం నెల్లూరు దర్గాలో అమ్మజాన్, బాబాజాన్‌లకు చాదర్ సమర్పించి ఎమ్మెల్యే కవ్వంపల్లి, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మొక్కు చెల్లించుకున్నాడు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా సుపరిపాలన కొనసాగాలని వేడుకున్నట్లు రాంబాబు తెలిపారు. ఆయన వెంట తడకపెల్లి రాజ్‌కుమార్ ఉన్నారు.

## ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్‌కు రంగం సిద్ధం

**-- మండల కేంద్రానికి చేరుకోనున్న సోషల్ ఆడిట్ సిబ్బంది**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం కింద జరిగిన పనులకు సోషల్ ఆడిట్ జరగనుంది. త్వరలోనే సోషల్ ఆడిట్ సిబ్బంది మండల కేంద్రానికి చేరుకొనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. గ్రామాలలో గత సంవత్సరం నుండి జరిగిన అభివృద్ధి పనులకు సుమారు ఆరు నుండి ఏడు కోట్ల రూపాయల లెక్క తేలనుంది.

# కనుమరుగవుతున్న కలప

పర్యాసంలో పర్యావరణం
విచ్చలవిడిగా వెలిసిన బొగ్గు బట్టీలు
బొగ్గుపాలవుతున్న పచ్చదనం
మామ్ముళ్ల మత్తులో కానరాని అటవీశాఖ అధికారులు



**వేములపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** పచ్చనిచెట్లు ప్రగతి మెట్లు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అడవుల శాతాన్ని పెంచాలనే సంకల్పంతో ప్రభుత్వం తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి అందరికి తెలిసిందే. ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలి ్సన కొందరు అధికారుల కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారి కలగానే మిగిలిపోతుంది. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితాహారం లక్ష్యంగా నీరుగారిపోతుంది. ప్రస్తుత మార్కెట్‌లో నల్లబంగారం భావించే బొగ్గుకు అధిక డిమాండ్ ఉంది. కొంతమంది దళారులు విలువైన జాతి సంపదను కొల్లగొట్టి పచ్చని చెట్ల ప్రాణం తీసి అగ్గిలో వేసి పర్యావరణాన్ని బొగ్గుపాలు చేస్తూ సొమ్మ చేసుకుంటున్నారు. వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాలలో దళారులు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడిచి నిబంధనకు విరుద్ధంగా బొగ్గు బట్టీలను నిర్వహించడానికి ముందస్తుగా రెవెన్యూ, పంచాయతీరాజ్, అటవీశాఖల అనుమతులను పొంది పర్యావరణకు ఏలాంటి హనీ కలగని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా రెవిన్యూ అటవీ రెవిన్యూ పంచాయతీరాజ్ శాఖల అధికారులు బొగ్గు బట్టీల వ్యాపారుల నుంచి ముడుపులు మామ్ముళ్ల మత్తులో కళ్ల మూసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో కొందరు చోట మోటా అండదండలతో అధికారుల సహాయంతో అక్రమ ఇటుక బట్టీలు నిర్వహిస్తూ సొము ౖ చేసుకుంటున్నారు. అక్రమ బొగ్గు బట్టీల నుంచి వెలువడే వాయు కాలుష్యం వల్ల వచ్చే దట్టమైన పొగతో ప్రజలు అనారోగ్యం భారిన పడటంతో పాటు వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. అయినప్పటికి అధికారులు బొగ్గు బట్టీల నిర్వాహకుల నుంచి మామ్ముళ్ల తీసుకోవడంతోనే ఏలాంటి చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారన్నరనే ఆరోపణలు వివస్తున్నాయి. గ్రామాల్లో అక్రమంగా నడుపుతున్న బొగ్గు బట్టీలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోలేక పోవడంతో సకాలంలో వర్షాలు కురవడం లేదని పర్యావరణానికి తీరని హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా బొగ్గు బట్టీలు నిర్వహించి పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేసి తెలంగాణ హరిత విప్లవానికి నాంది పలకాలని ఆర్టిఐ, పర్యావరణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, నారబత్తుల అనంతాచారితో పాటు పలువురు కోరుతున్నారు.





# తాటికొల్ రోడ్డును కమ్మేస్తున్న కంపచెట్లు

ఆపై రోడ్డుపై అడుగడుగునా ఏర్పడిన గుంతలతో నిత్యం వాహనదారుల నరకం





**దేవరకొండ,15డిసెంబర్,ప్రభాతవార్త:** మండలంలోని తాటికొల్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు పెరగడంతోపాటు , ఆయా గ్రామాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం సరిగా లేక రోడ్డుపై అడుగడుగునా ఏర్పడిన గుంతలతో నిత్యం వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. పెరిగిన కంపచెట్లను తొలగించకపోవడంతో దారిని మూసివేస్తున్నాయి.ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతాయేమోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.ఎదురుగా వచ్చే వాహనం వెళ్లేందుకు ప్రయత్నం చేస్తే ముళ్లకంప గీరుకుపోయి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ఈ సమస్య ఒకటైతే మరో సమస్య రోడ్డు గుంతలమయంగా మారడంతో అత్యవసర సమయంలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే వాహనదారులు జంకుతున్నారు. దేవరకొండ మండలానికి సంబంధించిన గ్రామాలతోపాటు డిండి మండల గ్రామాల వాహనదారులతో ఈ దారి నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏండ్లు గడుస్తున్నా రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోవడం,అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి కనిపిస్తుందని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్డు మార్గాన ద్విచక్ర వాహనదారులు రోడ్డు గుంతలతో ఉండటంతో కింద పడటం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు కంటికి తగిలి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.ఇంతకుముందు ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలకు హాని జరగకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కుర్మేడు ఊరకుంటలో అక్రమంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం

చెరువు భూముల్ని మట్టితోకప్పేస్తూ
ఊర కుంటను ఊద్చేస్తూ అక్రమ కట్టడాలు
భూగర్భ జాలాలు అడుగంటి పంటపొలాలకు
నష్టం వాటిల్లుతోందని రైతుల ఆందోళన
అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని
కుర్మేడు గ్రామ ప్రజల ఆవేదన

**చింతపల్లి ప్రభాతవార్త:** చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో గత వందల ఏండ్లుగా 86 సర్వే నెంబర్‌లోని గ్రామ చెరువు(ఊరకుంట)లో వాటర్ స్టోరేజి ద్వారా పంటపొలాలకు, బోర్లు, బావులు అడుగంటి పోకకుండా నీటిని నిలువచేస్తూ రైతులకు అండగా నిలిచినా ఊరకుంటను కొందరు భూ భూ బకాసురులు భూములకు అమాంతం రెక్కలు రావడంతో కుంటలు, చెరువులు అనే తేడా లేకుండా రైతులకు పైసల ఆశా చూపి, వారి వద్ద నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి కొందరు వేత్తలతో చేయి కలిపి కొందరు భక్ష బకాసురులు ఆ భూములలో అక్రమ కట్టాడాలకు తెర లేపారు. మట్టితో కుంటలను పూడుస్తూ నిర్మాణాలు చేపడితే భూగర్భ జలాలలను అడుగంటి పోతాయని, కుంట నీటిపైనే ఆధారపడి ఉన్న పంటపోలలో సుమారు 40 బోరు మోటార్లు ఉన్నాయని, కుంటలను పూడుస్తూ ప్రకతి సంపదను సైతం కరిగించేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ కుంట భూముల్లో కొందరు ప్రజాప్రతినిధులు అక్రమకట్టడాలకు అండగా నిలుస్తూ సొమ్ము చేసుకుంటున్నారని రైతులు వాపోయారు. ఊరకుంటను ఊద్చేయముందే అధికారులు స్పందిచి భూ గర్భజలాలను కాపాడాలని కుర్మేడు ప్రజలు, రైతులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై మండల నీటి పారుదల శాఖ దృష్టికి తీసుకెళ్లగా కుర్మేడు గ్రామంలో ఊర కుంటాలో అక్రమంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం, అక్రమ కట్టడాలు మా దృష్టికి వచ్చిందన్నారు. ఇట్టి విషయంపై గ్రామ పంచాయతీ సెక్రటరీకు లెటర్ పాస్ చేయడం జరిగిందన్నారు.

మట్టితో కుంటలను పుడ్చడంతో ట్యాంక్ సామర్థ్యం తగ్గి భూ గర్భజలాలు అడుగంటి పోయే అవకాశం ఉందని, ఎఫ్‌టిఎల్‌లో ఎటువంటి నిర్మాణ కార్యకలాపాలు చేపట్టకూడదని, బఫర్ జోన్ ఏరియాలో ఎటువంటి అనుమతి జారీ చేయబడదని, నీటి పారుదల చట్టం ఉత్తర్వులు జారీ చేశారు. కుర్మేడు గ్రామ పంచాయతీ సెక్రటరీని వివరణ కోరుతూ లెటర్‌ను సమర్పించారు.

ఈ విషయమై కుర్మేడు గ్రామంలో పైన పేర్కొన్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అనుమతులు ఏమైనా ఉన్నాయో లేదో స్పష్టం చేయాలని కోరారు. ఏదైనా అనుమతి ఇచ్చినట్లయితే, తదుపరి అవసరమైన చర్య తీసుకోవడానికి ఒక కాపీని వెంటనే కార్యాలయానికి సమర్పించాలని కోరారు.





# హాకీ హ్యాండ్‌బాల్‌లో హాలియా దూకుడు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** ఎంజియులో స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో యునివర్సిటీ టీలో నిర్వహిస్తున్న ఐసిటి ఆండ్ ఐ యుటి జట్ల ఎంపికలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని కళాశాలల విద్యార్థులు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడుతున్నారు.శుక్రవారం నిర్వహించిన హ్యాండ్ బాల్ మహిళలు మరియు హాకీ పురుషుల పోటీలకు వివిధ కళాశాలలనుండి విశేష స్పందన లభించిందని స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా॥ఉపేందర్ రెడ్డి వెల్లడించారు.ఉదయం నుండి సాయంకాలంవరకు జరిగిన పోటీలలో మహిళా జట్టు 8, పురుషుల జట్టు 10 పోటీపడగా హ్యాండ్‌బాల్ పోటలలో హాలియాలకు చెందిన రెండు జట్టు, హాకీ విభాగంలో రామన్నపేట, హాలియా జట్లు ఎంపికై తమ సత్తాను చాటారు.ఈ సందర్భంగా ఓఎస్‌డి టు విసి ప్రొ.అలువాల రవి మాట్లాడుతూ ఎంపికైన జట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులలో పోటీలలో తమ ప్రతిభను చాటిన వారిని యునివర్సిటీ జట్లకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంజియు పీడీలు డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి తదితర పీడీలు, అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# గ్రామీణ తపాల ఉద్యోగుల ధర్నా

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 15,ప్రభాతవార్త:*

దేశ వ్యాప్తంగా సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. దామోదర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారంనల్లగొండ పోస్టల్ ఎస్పీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున తపాల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలని కమలేష్ కమిటి సిఫారసులు అమలు చేయాలని వాళ్ళు కోరారు. సీనియార్టీ ప్రకారం ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ప్రభుత్వ టార్గెట్లను రద్దుచేసి వేధింపులు అరికట్టాలని కోరారు. చట్టబద్ధంగా సమ్మె నోటీస్ ఇచ్చి దేశవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే అధికారులు సమ్మె విరమించాలని నోటీసులు ఇస్తు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తపాల ఉద్యోగులు సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరిక చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు



ఆందోళనలు చేసిన కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ వైస్ ప్రసిడెంట్ ఆరకంటి యాదయ్య, డివిజన్ అధ్యక్షులు వి.సత్తయ్య, డివిజన్ కోశాధికారి ఎల్ దామోదర్‌రెడ్డి,రాజు సబిత సుచిత్ర శారద సునీత సత్యం, హరీష్, లక్ష్మి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన సన్‌షైన్ విద్యార్థులు

*చండూరు,15డిసెంబర్,ప్రభాతవార్త:*




కోదాడ పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్థానిక సన్‌షైన్ పాఠశాల విద్యార్థులు బి.చైతన్య, బి.లలిత్ కుమార్‌లు ఇద్దరూ రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్‌కు ఎంపికైన సంద ర్భంగా విద్యార్థులను, వారికి అత్యుత్తమ శిక్షణను అందించిన ట్రైనర్స్ నాని, అన్వేక్, ప్రవీణ్‌లను పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న శుక్రవారం ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైఫిల్ షూటింగ్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని,తద్వారా చదువులో కూడాఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడి సుష్మ,ప్రిన్సిపాల్ రవి కాంత్, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కలిసిన టీఎన్జీవో అధ్యక్షులు శ్రవణ్‌కుమార్

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 15,ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా శుక్రవారం హైద్రాబాదులోని సెక్రటరియేట్ పదవి బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యం లో కార్యాలయంలో ప్రారంభోత్సవ పూజలు నిర్వహించిన సంద ర్భంగా గౌరవపూర్వకంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ళ మురళి, జిల్లా ఉపాధ్యక్షులు డిఐరాజు కలిసి అభినందనలు తెలియజేశారు. చాలా కాలంగా ఆపరిష్కృ తంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా అన్ని సమస్యలను త్వరతగతిలో పరిష్కరించుకుందామని మంత్రి తెలిపారన్నారు. వారికి హృదయపూర్వకంగా టిఎన్‌జీఓస్ యూనియన్ నల్లగొండ జిల్లా పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు శుభాభినందనలు తెలిపారు.



## రైతులు యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోవాలి

...ఏడిఏ ఎల్లయ్య


*చండూరు రూరల్,15డిసెంబర్,ప్రభాతవార్త:*



మండలంలోని రైతులు యాసంగి సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని మునుగోడు డివిజన్ ఏడిఏ ఎల్లయ్య రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పుల్లెంల గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఆరుతడి పంటల అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఈ సీజన్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన శనగ,పెసర, మొక్కజొన్న వంటి పంటలను వేసుకోవాలిన రైతులకు సూచించారు. అనంతరం బోడంగిపర్తి గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులందరూ నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల వ్యవసాయ అధికారి రేవతి, ఏఈవోలు, రైతులు, పాల్గొన్నారు.

## సామాజిక సేవలు అభినందనీయం

*చిట్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*



మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మేడి హరికృష్ణ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న అన్నారు.గురువారం నాడు హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ హరికృష్ణ జిల్లా యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శిగా ఉండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*చిట్యాలరూరల్, డిసెంబర్ 15,ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వేముల వీరేశంను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డైరక్టర్లు, గడ్డం సత్తిరెడ్డి, ఏదుళ్ళ అజిత్ రెడ్డి, టేకుల కవితాఅంజిరెడ్డి, ఏనుగు రఘుమారెడ్డిలు శుక్రవారం హైద్రాబాద్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏటిఎం లేని మండలం

*చండూరు/గట్టుప్పల,15డిసెంబర్,ప్రభాతవార్త:*

నూతనంగా ఏర్పాటు అయిన గట్టుప్పల మండలంలో ఇండిక్యాష్ ఏటిఎం ఉపయోగంలో ఉండేది. మండలంలో ఉన్నటువంటి ఎనిమిది గ్రామాల ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాలవారు కూడా వ్యాపార పరంగా మండల కేంద్రానికి వచ్చి ఏటిఎంను వినియోగించుకునేవారు.కాగా మండల కేంద్రంలో ఉన్నటువంటి ఒకేఒక్క ఏటిఎంను రెండు నెలలనుంచి మూసివేశారు. దీంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మండల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మళ్లీ పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## రైతు బంధు కోసం దరఖాస్తులు చేసుకోవాలి

*చిట్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*

కొత్తగా భూమి పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చి ఇప్పటి వరకు రైతుబంధు పథకం ద్వారా లబ్ది పొందని రైతులు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు తెలిపారు. రైతులు స్వయంగా తమయొక్క రైతుబంధు వివరాలు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు,బ్యాంక్ అకౌంట్ బుక్ జీరాక్స్‌లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకుగాని, రైతువేదికలో వెంటనే ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు రైతుబంధు లబ్ధిపొందుతున్న రైతులు వివరాలు ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు.

## డిసెంబర్ 17న సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం

*చిట్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 17 స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి ఎండి అక్బర్ తెలిపారు. మండల కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# పోలింగ్ కేంద్రాల మార్పు చేర్పులపై అఖిలపక్ష సమావేశం

## మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయనున్న నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ప్రస్తుత పోలింగ్ కేంద్రాలలో మార్పు చేర్పులపై శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హరిబాబు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న జటావత్‌తండా, జేత్రామ్‌తండా, కాల్వపల్లితండా, కూర్యాతండా తదితర గ్రామపంచాయతీలలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనతో పాటు, 1500 ఓటర్ల కంటే అదనంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజన తదితర అంశాలపై ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు ప్రతిపాదనలు స్వీకరించినట్లు అయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి



నూకల సరళహన్మంతరెడ్డి, కమిషనర్ పూర్ణచందర్‌రావు, ఎంపిఓ వీరారెడ్డి, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, అర్ఐ శ్యామ్, అఖిలపక్ష నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్అర్)

*మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ శాసనసభ్యులుగా బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) శుక్రవారం హైద్రాబాద్ అసెంబ్లీలోని స్పీకర్‌చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా ఇప్పటికే ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ బిఎల్అర్ మాతృమూర్తి మృతి చెందడంతో అ కార్యక్రమాలు ఉండడం, అనంతరం వైరల్‌ఫీవర్ బారినపడటంతో బిఎల్అర్ ప్రమాణ స్వీకారం అలస్యమైంది. శుక్రవారం కుటుంబ సమేతంగా, సహచర కాంగ్రెస్ నాయకులు వెంటరాగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎదుట, ఐటి మంత్రి కె.శ్రీధర్‌బాబు, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టారు. బిఎల్అర్‌ను మంత్రులు, స్పీకర్ అభినందించారు. స్పీకర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, నాయకులు ప్రమాణ స్వీకారం చేసేందుకు హైద్రాబాద్ తరలివెళ్లిన ఎమ్మెల్యే బిఎల్అర్ కుటుంబ సభ్యులు



సతీమణి బత్తుల మాధవి, కుమారులు సాయిఈశ్వర్‌కుమార్‌రెడ్డి, సాయిప్రసన్నకుమార్‌రెడ్డిలు నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సజ్జల రవీందర్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, చలపతిరావు, ఎంపిటిసి ఇజ్రాయిల్, గుండ నరేందర్, జంగిలి లింగయ్యయాదవ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, కుమార్‌లున్నారు.

# సమాజంలో బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*అలగడప(మిర్యాలగూడరూరల్), డిసెంబర్ 15 ప్రభాతవార్త*

సమాజంలో బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లిదండ్రులు లింగ వివక్ష విడనాడి బాలికలను ఉన్నత విద్యలో ప్రోత్సాహించాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బాలురతో సమానంగా అవకాశాలు ఉన్నందున చదువులో రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టాలని, హింసకు గురి అయితే 1098 నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రాధిక, నజీమాబేగం, ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు రావిరాల అంజయ్య, దయాకర్, పద్మ, రమాదేవి,



అంగన్‌వాడీ టీచర్లు సైదాబి, అరుణ, మణెమ్మ, అంజమ్మ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులతో తహసీల్దార్ సమీక్ష

*నిడమనూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త:*



బూత్ స్థాయి అధికారులతో తహసీల్దార్‌కృష్ణయ్యశుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 2024లో నిర్వహించే ఎన్నికలపై బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ, ఎస్ఎస్అర్‌పై వివరించారు. 1500 ఓటర్లకు గాను ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో అర్ఐ సునిత, సందీప్, మల్లిఖార్జున్, వంశీ, రాజేశ్వరి, పద్మ, స్వాతి, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

## అంజనేయస్వాముల ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ,డిసెంబర్ 15 ప్రభాతవార్త*

అంజనేయ మాలధారణ ధరించిన భక్తులు శుక్రవారం మిర్యాలగూడలో ప్రత్యేక పూజలు జరిపారు. పిఠాధిపతి జయరాం, హనుమాన్ జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మురళిశర్మ, హనుమాన్ జాగరణ సమితి అధ్యక్షులు పతాని కృష్ణగురుస్వాములతో కలిసి ప్రధాన వీధుల్లో కలశయాత్ర జరిపారు. అనంతరం గాయత్రి యజ్ఞం చేపట్టి దాతల సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనశరణ్యచార్యులు, రామాచార్యులు, కృష్ణప్రసాద్‌చార్యులు, జయరాజు, దశరధ, సతీష్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి తుమ్మలను కలిసిన తెలంగాణ 'అత్మ' ప్రాజెక్ట్ నాయకులు

*మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్‌రావును శుక్రవారం తెలంగాణ 'అత్మ' ప్రాజెక్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అడావత్ కృష్ణనాయక్ అధ్వర్యంలోని ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయన పుష్పగుచ్చాలందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం 'అత్మ' ప్రాజెక్ట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వ్యవసాయ అనుబంధరంగాలలో అయా శాఖలాభివృద్ధి, శిక్షణ, ప్రోత్సాహాలు తదితర సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. అయన వెంట ప్రాజెక్ట్ కోశాధికారి జ్యోతిలక్ష్మిలున్నారు.

## రైస్ మిల్లులపై రెండో రోజు కొనసాగుతున్న ఐటి అధికారుల దాడులు

*మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

రైస్ మిల్లులకు ప్రసిద్ధిగావించిన మిర్యాలగూడ పట్టణంలో అదాయపన్నుశాఖ(ఐటి) అధికారులు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని రైస్‌మిల్లులపై శుక్రవారం రెండో రోజు దాడులు కొనసాగించారు. గత నెలలోనూ ఇక్కడి రైస్ మిల్లులపై ఐటి అధికారులు తనిఖీలు చేసిన విషయం విధితమే. మిర్యాలగూడ రైస్ ఇండ్రస్టీస్ నుంచే హైద్రాబాద్, కర్ణాటక సహా దేశంలోని ఇతర ప్రాంతాలకు..దుబాయ్, ఇతర దేశాలకు రైస్ ఎగుమతుల నేపథ్యంలో పెద్ద ఎత్తున రైస్ వ్యాపారం సాగుతోంది. అయితే జీఎస్టీ, ఐటి ఇతర పన్నుల చెల్లింపుల విషయంలో మిల్లర్లు అక్రమాలకు తెరతీశారని, ఈ క్రమంలోనే గత నెలలో రైస్ మిల్లులపై, వారి ఇళ్లపై తనిఖీలు చేశారు. హైద్రాబాద్‌శాఖ పరిధికి చెందిన సుమారు 40మంది అధికారులు అరు బృందాలుగా విడిపోయి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి శివారులోని అర్ఎస్వి, సాంబశివ, సూర్య, వైష్ణవి, సాయిజయలక్ష్మి రైస్‌మిల్లులతో పాటు ధాన్యం నిల్వల గోదామును సైతం రెండో రోజు ఐటి అధికారులు తనిఖీలను కొనసాగించారు. కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మిల్లులో ఉన్న ధాన్యం స్టాక్, ఇతర రికార్డులను పరిశీలించినట్లు తెలుస్తోంది. అరు బృందాలుగా మిర్యాలగూడకు చేరుకున్న ఐటి అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు.

## ఈత చెట్టుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు

*తుంగతుర్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన గుండ్ల మల్లయ్య కులవృత్తి అయిన గీతా కార్మికుడిగా జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు అతను గీస్తున్న ఈత చెట్టుకు నిప్పు పెట్టడంతో ఉపాధి కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపి తనకు తగు న్యాయం చేయాలని అధికారులను కోరుకుంటు న్నట్లు తెలిపారు.



# బీబీనగర్ ఎయిమ్స్ ఉద్యోగాల భర్తీకై దరఖాస్తులు

భువనగిరి ప్రభాతవార్త:

బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) సంస్థ ఉద్యోగ భర్తీ ప్రకటన విడుదల చేసింది. అకాడమిక్ కోటాలోని జూనియర్ ప్రెసిడెంట్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నది. మేరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరింది. నోటిఫికేషన్‌లో భాగంగా మొత్తం 40 పోస్టులను భర్తీ చేయనున్నారు. జూనియర్ రెసిడెంట్ నానకాడమిక్ 40 పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు. ఎంబీబీఎస్ లేదా బిడిఎస్ ఉత్తీర్ణత కలిగి ఉండి 37 ఏళ్ల వయస్సు మించి ఉండరాదు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి. జనరల్ అభ్యర్థులు రూ.1180, ఈడబ్ల్యూఎస్ రూ.944 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు ఫీజు చెల్లింపు నుంచి



మినాయింపు ఉంటుందని ఎయిమ్స్ నోటిఫికేషన్‌లో వివరించింది.

# మోత్కూర్ మున్సిపాలిటీ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

మోత్కూర్ ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎలాగందుల సత్యనారాయణ, అధ్యక్షులుగా కూరపాటి రాములు, ప్రధాన కార్యదర్శిగా వంగరి రాములు, ఉపాధ్యక్షులుగా పసునూరి యాదయ్య, కోశాధికారిగా నోముల రమేష్, కమిటీ సభ్యులుగా పసునూరి రమేష్, గుర్రం చంద్రశేఖర్, పోచం రాజు, ముషం సంతోష, ముషం సోమేశ్, తాటి కరుణాకర్, జలది సత్యనారాయణ, జోగు రామచంద్రయ్య, బిరుదు శ్రీను, చిందం శ్రీనివాస్, ఏళ్ల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ రాములు, మాజీ అధ్యక్షులు పెండం శ్రీను, సహకార సంఘం కార్యదర్శి గంగుల నర్సయ్య, కుల బంధావులు పసునూరి



నారాయణ, గుండు శ్రీను, వంగరి జంయ్య, కనక సేన, పోచం శ్రీను, రమణ, జయమ్మ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసిన ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొండల్‌రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మెట్టు కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తన నివాసంలో శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంగళారపు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివరాత్రి సాయిలు, సభ్యులు ముత్యాలు, కందుల నరేష్, వడ్లకొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు ప్రభుత్వ విప్ హర్షం వ్యక్తం చేసిన బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం నలుగురు శాసనసభ్యులను ప్రభుత్వ విప్‌లుగా ప్రకటించి అందులో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాకు చెందిన వారికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దాత బల్ల దామోదర్ దంపతులకు సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేటకు చెందిన రిటైర్డ్ ఎంఈఓ సీనియర్ సిటిజన్ ఫోరం మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్ వరలక్ష్మి దంపతులను శుక్రవారం యాదగిరిగుట్ట పద్మశాలి సత్రంలో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రజతోత్సవాల సందర్భంగా సత్రం దాత కావడంతో ఈ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సత్రం నాయకులు పాలకవర్గం దాతలు సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుడిని దర్శించుకున్న సీనియర్ సిటిజన్ ఫోరం బృందం

యాదగిరిగుట్ట /రాజాపేట ప్రభాతవార్త:



సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా నాయకులు రాజాపేట మండల శాఖ అధ్యక్షులు, రిటైర్ట్ ఎంఈఓ, దాత బల్ల దామోదర్ వరలక్ష్మి దంపతులు, చింతకింది మల్లయ్య దంపతులు శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.




## మృతుడు ఉగ్గే భిక్షపతి కుటుంబానికి పలువురి సహాయం

ఆత్మకూర్(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన ఉగ్గే బిక్షపతి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున రూ.10వేలు ఆర్థిక సహాకారంను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఉగ్గె బిక్షపతి పార్థీవ దేహానికి స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డిలు పూలమాల వేసి నివాళులు అర్పించి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహకారాన్ని అందించారు. అదేవిధంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా, కొప్పుల హరిదీప్ రెడ్డిలు పూలమాల వేసి నివాళులు అర్పించి, కేహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సహాకారాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, వార్డు మెంబర్ మల్లేశం, జన్నాయికోడే యుగేందర్, యాస వెంకట్ రరెడ్డి, జోట్ట సురేందర్ కప్పే సత్తయ్య, యెలగందుల శ్రీను, యెలగందుల శ్రీను, కోరే పాండు, గుండెగానీ కిరణ్, లోడి మహేష్. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కోరే వెంకన్న, నాతి రాజు, బూడిద శేఖర్, మజ్జిగ రాంబాబు, కోరే కనకయ్య, మజ్జిగ బీరయ్య, కోరే బీరయ్య, కప్ప సత్తయ్య, బండ నర్సయ్య, కోరే మల్లేష్, రంగ పరుషరాము, మజ్జిగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రీయ విద్యాలయ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి, ప్రభాతవార్త :



కేంద్రీయ విద్యాలయ 60వ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రాండ్ పేరెంట్స్ డేను భువనగిరి కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.చంద్రమౌళి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిల్లల గ్రాండ్ పేరెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ .. స్కూల్ యొక్క చరిత్ర గురించి పిల్లల పెంపకంలో గ్రాండ్ పేరెంట్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

# ప్రభుత్వ విప్‌గా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంపిక పట్ల హర్షం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి మండలి నిర్ణయంతో ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన బడుగు బలహీన వర్గాల నేత బీర్ల అయిలయ్యకు ప్రభుత్వ విప్‌గా నియమింపచేసినందున యాదగిరిగుట్ట వాసులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్‌లు, పట్టణ నాయకులు బీర్ల అయిలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి పట్టణ అధ్యక్షుడు బందరావు భిక్షపతి, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్‌యాదవ్, 1వ వార్డు కౌన్సిలర్ గౌలికర్, అరుణరాజేష్, బిట్టు హరీష్, సుడుగు జీవన్‌రెడ్డి, గుండ్లపల్లి నరసింమా, భరిగే రంచెందర్, పెలిమెల్లి వెంకటేష్, నువ్వుల రమేష్, అరే రాంచెందర్, పూసల భారత్, ప్రవీణ్, సయ్యద్ సలీం, సుధగాని గోపాల్, సుధగాని శ్రీహరి, పల్లేపాటి మహేష్, బొజ్జ సంబేష్, గుండు నరసింహా, మరగొని శ్రీరామ్మూర్తి, ఎం.డీ.సలం, ములుగు నరసింహా, మహేమూద్, మిట్ట చెందర్, సుడుగు వెంకట్‌రెడ్డి, సాయిలు, బిట్టు కిషోర్, కస్తూరి, గండ్లపల్లి ముత్యాలు, కొమ్మాగాని నరసింహా, ముక్కార్ల రాజు, అరే కనకప్రసాద్, ఉప్పాలయ్య, బండ నరసింహులు, తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## -సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం




భువనగిరి ప్రభాతవార్త: నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవలంబించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. తెలంగాణ రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస పనికి తగిన వేతనాలు అందక పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు అనేక రంగాల కార్మికులు సమ్మె నిర్వహించారన్నారు. అంగన్వాడీలు, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తే గత ప్రభుత్వం దాటవేతే చేసిందని, వెంటనే వారి సమస్య పరిష్కరించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందివ్వాలని, కార్మిక శాఖలో గత సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న క్లైములు విడుదల చేసి బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు కార్మికులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, గొరిగె సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు బోడ భాగ్య, మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మాతయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహాంగీర్, మంచాల మధు, బత్తుల దాసు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంజారా జాతికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

## -లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్



తుర్కపల్లి ప్రభాతవార్త: నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన(లాంబడి) జాతికి చెందిన ఎమ్మెల్యేలను ఒకరిని మంత్రివర్గంలో స్థానం కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భుక్యా సంతోష్ నాయక్ మీడియా సమక్షంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే గిరిజనులకు అపారమైన ప్రేమ, గిరిజనుల పట్ల ఇందిరాగాంధీ చూపిన చొరవ గిరిజన ప్రజలు ఎప్పుడు మరువలేనిది, కాబట్టి ఇందిరమ్మ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీలో గిరిజనులకు ఒక మంత్రి పదవి కేటాయించి 45 లక్షల గిరిజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడావలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విన్నవించుకున్నారు. రాష్ట్రంలో గిరిజనులు 10 శాతం ఉన్నారని, అందులో 7.2 లంబాడీలు ఉన్నారని, కాబట్టి తదుపరి మంత్రి పదవుల్లో గిరిజనులకు ఒక మంత్రి పదవి ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్, సురేష్ నాయక్, రమేష్ నాయక్, మండల అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు



తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రభుత్వం ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుండి ఆలేరు ప్రజలకు చేస్తున్న సేవను గుర్తించి, తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన బీర్ల ఐలయ్యను గుర్తించి శుక్రవారం ప్రభుత్వం ప్రభుత్వ విప్‌గా నియమించడం సంతోషకర విషయం అని అన్నారు. ఆలేరు ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సొన్నాల రఘు, ఉపాధ్యక్షుడు బండారు యాదగిరి, సీనియర్ నాయకులు పాంగల కిష్టయ్య, మోత్కుపల్లి రఘు, ఆకుల శేఖర్, శ్రీరామ్ మూర్తి, రాముల నాయక్, భిక్షపతి నాయక్, సురేందర్ నాయక్, సపకిష్టయ్య, గుంటి గణేష్, సోమల్ల బీరయ్య, బొల్లారం రంజిత్, పాముల రాజు గౌడ్, రవి నాయక్, బాలు నాయక్, మహేందర్ నాయక్, నరేందర్ నాయక్, జనార్దన్, సునీల్, రవి నాయక్, భాస్కర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# జాలలో ఉపాధి సమావేశం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం జాల గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు రైతులకు ఉపయోగపడే పండ్ల తోటలు కాలువలు అభివృద్ధి గట్లు వేయుట కంపు చెట్లను తొలగించుట తదితర పనుల కోసం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను ఉపాధినములను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లా రాష్ట్ర స్థాయిలో గ్రామాన్ని గుర్తించారు. ఇట్టి అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు ఐకమత్యంతో అభివృద్ధికి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, కనుకయ్య, సుశీల, మొగిలి వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బర్ల కవిత, కరోబార్ నరసింహులు, గ్రామంలోని మహిళా సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, కార్యదర్శి ఉమేష్ పాల్గొన్నారు

# బీర్లకు ప్రభుత్వ విప్ నియామకంతో రాజాపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్‌గా నియమించడంతో శుక్రవారం రాజాపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజాపేటలోని మహాత్మా గాంధీ కూడలి వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెబుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మోత్కుపల్లిని సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త: మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులను శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హైదరాబాద్ బేగంపేటలోని తన నివాస గృహంలో కలిసి తస్కరించి కృతజ్ఞతలు చెప్పారు.



# వైశ్యజాతి ముద్దుబిడ్డ,అమరజీవి పొట్టి శ్రీరాములు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

వైశ్యజాతి ముద్దుబిడ్డ,అమరజీవి పొట్టి శ్రీరాములుఅని వాసవి,వనితా క్లబ్‌ల అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్,వీరవెల్లి శ్రీలతా కోటేశ్వరరావులు అన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రధాన కూడలిలో చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టి అమరజీవి అయ్యారని వారి త్యాగనిరతి వైశ్యజాతికి వన్నె తెచ్చిందన్నారు.అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాసరావు,వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శిపాలి శెట్టి



సంధ్య,ఊటుకూరు నటరాజ్,నీలా రామ్మూర్తి,వీరవల్లి కోటేశ్వరరావు,పంఖడిమర్రి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస ఉత్సవాలకు మేళ్లచెరువులో భారీ ఏర్పాట్లు

మేళ్ళచెరువు డిసెంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళాసమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవాల ఏర్పాట్ల గురించి జరిగిన భక్తుల సమావేశంలో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఈనెల 16వతేదీ సాయంత్రంనుంచి జనవరి15 రాత్రి వరకు 30రోజులపాటు జరగనున్న ధనుర్మాస ఉత్సవాల్లో ప్రతిరోజు జరుగు దైవకార్యక్రమాలతోపాటు ఉదయం,రాత్రి జరుగు దైవనామస్మరణ భజనా కార్యక్రమాల్లో గ్రామప్రజలంతా పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి,అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు.16న విశ్వక్సేన ఆరాధన,గోపూజతో ఉత్సవాలు ప్రారంభం,17న విష్ణు సహస్రనామపారాయణములు,తిరుప్పావై పాశురపఠనములు,18న తులసీమాల సేవ,19న అష్టదళపాద పద్మారాధాన,20న సహస్రనావఎఅర్చనలు,21నతిరుప్పా వడసేవ,22న పంచామృతాభిషేకములు,23న ఉత్తరద్వారదర్శనము,వ్రతములు,గ్రామోత్సవం,రథోత్సవం,24న సూర్యసహస్రనామఅర్చనలు,పారాయణములు,25న అభిషేకములు,పల్లకీసేవలు,26న హనుమాచాలీసాపారాయణములు,27న సామూహిక కుంకుమార్చనలు,గుడిసేవలు,28న పాలాభిషేకములు,29న సహస్రనామ కుంకుమార్చనలు,30న సప్తహారతులు,వివిధ అభిషేకములు,31న పుష్పాభిషేకములు,జనవరి 1న శివకేశవులకు ప్రత్యేక అభిషేకములు,2న సీతారామ హనుమలకు సహస్రనామఅర్చనలు,3న విశ్వక్సేన గణపతిస్వామివారికి ప్రత్యేక అభిషేకములు,4న శ్రీవాడపల్లి లక్ష్మినర్సింహస్వామి మీనాక్షి అగస్త్యేశ్వరదేవాలయములకు భక్తుల బస్సు యాత్ర,5న అమ్మవార్లకు ప్రత్యేక అర్చన అభిషేకములు,6న శ్రీవెంకటేశ్వరునికి పాలాభిషేకములు,7నఏకాదశ వ్రతములు,8న శివకేశవులకు సహస్రనామ అర్చనలు,అభిషేకములు,9న అరటి పండ్లతో ఆంజనేయస్వామివారికి అర్చనలు,అభిషేకములు,1న సత్యదేవునికి సహస్రనామ అర్చనలు,11న 200లీటర్ల పాలతో,200కేజీల పంచదారతో మహాకుడార్రై ప్రసాద నివేదన,12న అమ్మవార్లకు సహస్రనామ అర్చనలు,కుడార్రై ఉత్సవం,13న శ్రీలక్ష్మినర్సింహస్వామివారికి విశేష అభిషేకములు,14న శ్రీగోదారంగనాథ కళ్యాణోత్సవం,రథోత్సవం,దాతలు సిద్ధం వెంకట రత్నంలక్ష్మిదేవిల సారధ్యంలో ప్రసాదాలు వితరణ,15న భోగిపండ్లు,పవళింపుసేవ,మహా అన్నప్రసాద వితరణ,గర్భాలయం,ప్రధాన ఆలయం,శ్రీవారి కళ్యాణ మండపం నిర్మాణములకు సుమారు రూ.35లక్షలు ఖర్చు చేసిన మహాసిమెంట్ యాజమానులు ,రామానుజదాసులు జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణ దంపతులకు దేవాలయం మెట్ల ముందు ఉన్న ఖాళీస్థలాన్ని రూ.6లక్షలతో దేవాలయమునకు కొనిపెట్టిన స్థల దాతలు పోశం వెంకటరెడ్డి,నర్సిరెడ్డి,వీరారెడ్డి దంపతులకు 30రోజులపాటు ప్రతినిత్యం స్వామివారి అమ్మవార్ల పూలఅలంకరణకు పూలు సమర్పిస్తున్న దాతలు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ దంపతులకు అభినందనలు,కృతజ్ఞతలు,ఆశీర్వచనాలు తెలిపారు.వాడపల్లిలో బస్సుయాత్ర భక్తులందరికీ ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేసిన దాతలు ఇంటోరి హనిమిరెడ్డి లక్ష్మి,మృత్యుంజయశాస్త్రి.సిద్ధయ్య దంపతులను అభినందించి ఆశీర్వదించారు. ఈ సమావేశంలో నరగిరినాదుని రాఘవాచార్యులు,లక్ష్మినర్సింహాచార్యులు,రంగభట్టరాచార్యులు,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,మృత్యుంజయశాస్త్రి,విష్ణువర్ధన శర్మ ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మతోపాటు ఉత్సవ కమిటీల సభ్యులు,దాతలు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

శాలిగౌరారం 15 ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగిరి గ్రామ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, సిరిపంగి రాములు, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, చిత్తలూరి శ్రీనివాస్, లోడే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం


త్రిపురారం,15డిసెంబర్,ప్రభాతవార్త:



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన మండల కేంద్రంలోని దుబ్బలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యులు అవిరెండ్ల అశోక్ పూరిల్లు శుక్రవారం మద్యాహ్నం ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పూరిల్లునుండి మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కలవారు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా, అలవికాకపోవడంతో ఫైర్‌ఇంజన్ సహకారంతో మంటలను ఆర్పివేశారు. ఎంఎర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి,పంచనామా నిర్వహించి ఆస్తినష్ట వివరాలను నమోదు చేసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నా దళిత బంధు డబ్బులు ఇప్పించండి మహాప్రభు

తిరుమలగిరి 15 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో దళిత బంధు పథకంలో మోసం చేసి నాకు రావాల్సిన పది లక్షలకు 6 లక్షల 40 వేలు మాత్రమే ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకుండా జీఎస్టీ పేరుతో మోసం చేశాడని తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన కందుకూరి కుమారస్వామి ఆరోపించారు. శుక్రవారం మున్సిపాల్టీ కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కందుకూరి కుమారస్వామి అనే నేను దళిత బంధులో చెప్పుల షాప్‌కు దరఖాస్తు చేసుకోగా నా అప్లికేషన్ మార్చి తుమ్మ భిక్షం అతని కుమారుడు కలిసి నీకు కిరాణా షాపు మంజూరైందని చెప్పి 6 లక్షల 40 వేల రూపాయల చెక్కు ఇచ్చి మిగిలిన డబ్బు ఏవి అంటే ఇవ్వను జీఎస్టీ కట్టాను, నీకు అంతే వస్తాయని చెప్పారు. లేదు నాకు డబ్బులు రావాలని అడిగితే ఇవ్వను నీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించారని ఆయన తెలిపారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి నాకు రావాల్సిన మొత్తం డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని జిల్లా అధికారులను కోరుకుంటున్నాను.




# చెరువులను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

### నీటి పారుదలశాఖ డీఇ అమరేందర్‌రెడ్డి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త



చెరువులు,కుంటలు,కాలువలను ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నీటి పారుదలశాఖ డీఇ అమరేందర్‌రెడ్డి అన్నారు.మండలంలోనిపెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన ఊర చెరువును మట్టిపోసి ఆక్రమిస్తుండగా కొంతమంది ఇచ్చిన సమాచారం మేరకు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులను కబ్జా చేయడం ద్వారా చెరువు సామర్థ్యం తగ్గిపోయి నీరు అడుగంటి పోతుందన్నారు.చెరువును ఆక్రమించిన వారిపై తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.చెరువు సొసైటి సభ్యులు తమ చెరువులను పర్యవేక్షించుకోవాలని సూచించారు.ఆయన వెంట ఎన్ఎస్‌పిఏఈ రాజేశ్వరి,వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాము,లష్కర్ రాచూరి నగేష్,టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య,సొసైటి సభ్యులు నాగయ్య,యడవెల్లి వెంకటకృష్ణ,యాగాని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన కమీషనర్

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 4వవార్డు రాజీవ్‌నగర్‌లో రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ బాష పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతాలోపం లేకుండా సిసిరోడ్డు పనులనుత్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ జానకిరాములు,బిఆర్ఎస్‌పార్టీ నాయకుడు పానుగంటి సామేలు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస ఉత్సవాలలో భక్తులంతా పాల్గొనాలి

మేళ్ళచెరువు డిసెంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక మైహోంఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవిసమేత శ్రీకళ్యాణ శ్రీవెంకటేశ్వర స్వామిదేవాలయంలో శుక్రవారం జరిగిన ధనుర్మాస ఉత్సవాల ఏర్పాట్ల సమావేశంలో నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు మాట్లాడుతూ 30రోజుల పాటు జరగనున్న ధనుర్మాస ఉత్సవాలలో ప్రతినిత్యం భక్తులంతా భక్తి శ్రద్ధలతో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి దైవఅనుగ్రహం పొందాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీల సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లని పిల్లల గుర్తింపు

*నాగారం 15 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి, పస్తాల గ్రామాల్లో పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించేందుకు క్లస్టర్ సిఆర్‌పిలు శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించడంతో పాటు పాఠశాలలకు వెళ్లని వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించడానికి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బడి బయట పిల్లలను, మధ్యలో బడి మానేసిన పిల్లలు, నెల రోజులకు పైగా తరగతులకు హాజరు కాక పోయినా పిల్లల వివరాలను తెలుసుకొని ప్రబంద్ పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు హరిప్రసాద్, స్వామిగౌడ్, ఆయా గ్రామాల ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి సన్మానం

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త*



అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం హుజూర్‌నగర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, తిరిగి మంత్రిగా నియమించబడటం, మీరు ఎమ్మెల్యేగా కోదాడనుంచి గెలుపొందడం వల్ల కోదాడ-హు జూర్‌నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ ప్రధాన రహదారి అభివృద్ధి పనులతోపాటు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నీ జరిగేలా ప్రయత్నించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఎ.అబ్దుల్ మజీద్, సమ్మెట సుబ్బరాజు, పాశం రామరాజు, జంజిరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ వాయిదా

*మఠంపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త*

శనివారం ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీపై ఓపెన్‌ఫోరం నిర్వహించాల్సి ఉండగా డిఆర్‌డివో ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగిందని ఎంపిడివో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పలు శాఖల అధికారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని 14వ విడత సామాజిక తనిఖీ ఓపె న్ ఫోరంపై తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## బేగంపేటలో బీర్ల ఫౌండేషన్ సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో పులి వీరాంజి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆలేరు శాసనసభ్యురాలు బీర్ల ఐలయ్య మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బేగంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట గోపాల్, కాసుల భాను, జెల్లా భాస్కర్, పులి సత్తయ్య, హేమా ప్రతాప్, గుర్రం రాములు కుటుంబాన్ని పరామర్శించారు.

## నూతన పోలింగ్ కేంద్రాలపై అఖిలపక్ష సమావేశం

*త్రిపురారం,15డిసెంబర్,ప్రభాతవార్త:*

త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని ఏర్పాటు చేయనున్న నూతన పోలింగ్ కేంద్రాలలో మార్పు చేర్పులపై శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం ఉన్న 48 పోలింగ్ కేంద్రాలలో 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలతోపాటు 15వందలకు ఓటర్లుపైగా ఉన్న పోలింగ్ కేంద్రాలలోఉన్న మార్పుతోపాటు రూప్లాతండా, అల్వాల్‌పాడు, మునగబాయి గూడెం, బుడ్డి తండా, తదితర ఆవాసాలలో అవసరం ఉన్న చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు ప్రతిపాదనలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో అలివేలు మంగమ్మ, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు, ఏఆర్ఐ ఝాన్సీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

*పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగాల గ్రామంలో కరెంట్ షాక్ గురై ఇటీవల మృతి చెందిన మామిడి కృష్ణయ్య కుటుంబానికి గురువారం రాత్రి మృతుని చిన్ననాటి, పదవ తరగతి స్నేహితుల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని పరామర్శించి బార్య పిల్లలకు మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణయ్య లేని లోటు కుటుంబానికి తీరనిలోటు అన్నారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి దుర్గారావు, వీరమల్ల సైదులు, పిన్నని ప్రవీణ్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రణపంగా మదు, మేకల సైదులు, నగేష్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముస్లిం సోదరులు సంబురాలు

*ఆలేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్‌గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నిక కావడంతో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ ఆద్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున జామ మసీద్ ఆవరణంలో ముస్లిం సోదరులకు సీట్లు పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జైనుద్దిన్, ఎండి బాబా, ఎండీ గౌస్, ఎండీ రఫీ, ఎండి మహమ్మద్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## యాదవ రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షునిగా ఉప్పల నాగమల్లు యాదవ్

*తుంగతుర్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఉప్పుల నాగమల్లుయాదవ్‌ను రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ శుక్రవారం ఆసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జునయాదవ్ చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్క యాదవ సోదరులు కలిసికట్టుగా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉప్పుల నాగమల్లు మట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతం కోసం యాదవుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బడుగుల నాగార్జునయాదవ్‌తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులకు యాదవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన మహేష్‌యాదవ్, ఉప్పుల రంగయ్య, ఉప్పుల లింగయ్య, సోమయ్య, బోయిన గణేష్, గుండాల సందీప్ జటంగి మదు తదితరులు పాల్గొన్నారు.

## గౌరమ్మ మృతి పట్ల సంతాపం

*పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుందరి రామారావు తల్లి గౌరమ్మ ఇటీవల మృతి చెందగా పెద్దకర్మకు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్తినేని శ్రీనివాస్, నకరికంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాది మార్గాలను ఎంచుకోవాలి

*ఆలేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*



యువత ఉపాది మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ షిరిడి సాయి వాటర్ ప్యూరిఫైడ్ ఎంటర్‌ప్రైజెస్ యజమానిలు పెరపు సిద్దులు, గుజ్జ రాజేశ్వర్, దుకాణంను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అద్యక్షులు పెరపు రాములు, జెట్టా సిద్దులు, కుళ్ల సిద్దులు, వట్టిపల్లి లక్ష్మణ్, కుల్ల నర్సింహులు, తుంగ కుమార్, పెరపు కృష్ణ, హనీఫ్, పోరాళ్ల సతీస్, మదుసుదన్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# గనులపై కనబడుతున్న యువ కార్మికులే తాము సాధించిన ప్రధాన హక్కు

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి గనులపై కనబడుతున్న యువ కార్మికులే తాము సాధించిన ప్రధాన హక్కుని, జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాల హక్కును తిరిగి కారుణ్య నియమకాల పేరుతో అమలు చేయించామని, తద్వారా ఇప్పుడు సింగరేణిలో యువ శక్తి పెరిగి, యువ కార్మికులు కనిపిస్తున్నారని, అది టిబిజికెఎస్ ఘనత అని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గని ఆవరణలో ఫిట్ కార్యదర్శి మల్లికార్జున్ అధ్యక్షతన శుక్రవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు సాధించిన సంఘంగా గనులపైకి వచ్చి ఓట్లు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉందని, మిగతా జాతీయ సంఘాలు, వేజ్‌బోర్డు సంఘాలు ఉన్నప్పటికీ కార్మికులకు ఎలాంటి న్యాయం చేయలేకపోయారని, కేవలం ఓట్ల కోసం ఇక్కడికి వచ్చి ఒక ప్రాంతీయ సంఘాన్ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా కోల్ ఇండియా కన్నా భిన్నంగా 16 అదనపు హక్కులతోపాటు 80కి పైగా హక్కులు సింగరేణిలో సాధించాని అన్నారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో మరోమారు టిబిజికెఎస్‌ను గుర్తింపు సంఘంగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, అనిల్ రెడ్డి, తోకల సమ్మయ్య, మామిడి తిరుపతి, బేతి చందయ్య, నరేష్, నరేందర్, సంపత్ రెడ్డి, ఖాసీం, ఆవుల రాములు, శిరిశెట్టి రాములు, సంతోష్, బాబురావు, రాజారాం, వెంకటేష్, మహేందర్, శ్రీను, ఓదెలు తదితరులున్నారు.

# సింగరేణి మనుగడ సాగించాలంటే ఐఎన్‌టియుసిని గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి మనుగడ సాగించాలన్న, కార్మిక హక్కులు పరిరక్షింపబడాలన్న, నూతన హక్కులు సాధించబడాలన్న ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో గడియారంపై గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని యూనియన్ నాయకులు అక్బర్ అలీ కోరారు. సింగరేణి ఆర్జీ2 పరిధిలోని వకీలుపల్లి గనిలో శుక్రవారం ఆర్జీ 2యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోఐసం ఐఎన్‌టియుసి నిరంతరం పోరాడుతుందని, బంగారు బాతులాంటి సింగరేణిని టిబిజికెఎస్ నాయకులు దోచుకున్నారని అన్నారు. ఈసారి ఐఎన్‌టియుసిని సంఘాన్ని గుర్తింపు సంఘంగా గెలిపిస్తే ఆరు గ్యారెంటీలే కాకుండా కార్మికులకు ఎన్నో హక్కులను సాధిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, రవీందర్, అక్రం, ఎట్టం క్రిష్ణ, మార్కండేయ, దశరథం గౌడ్, విజయ్,



ఉమేష్, గుడాల అంజయ్య, జగదీష్, లక్కం నగేష్, బానోతు జాన్ కుమార్, అబిడి రాజిరెడ్డి, క్రాంతి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# లాభాల బోనస్, వాటా, పెన్షన్ సాధించిన సంఘం ఎఐటియుసిని గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో కార్మికులకు లాభాల బోనస్, లాభాల వాటా, పెన్షన్ సాధించిన సంఘంగా ఎఐటియుసిని గెలిపించాలని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ్య కార్మికులను కోరారు. సింగరేణి ఓసిపి 3 కృషి భవన్‌లో శుక్రవారం బ్రాంచి కార్యదర్శి జిగురు రవందర్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం నిజాం కాలంలో పుట్టిన ఎఐటియుసి 82 సంవత్సరాలుగా సింగరేణి ఎన్నో అగ్రిమెంట్‌ల ద్వారా ఎన్నో హక్కులు సాధించామని, ఏ హక్కులు సాధించని సంఘాలు ఈ రోజు అన్ని చెస్తామపి చెబుతున్నాయని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కార్మిక వర్గం అంతా కూడా నక్షత్రం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, రజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, రవికుమార్, వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, సంపత్, కనకయ్య, కుమారస్వామి, రాంకుమార్ తదితరులున్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కార్పొరేటర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రామగుండం 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు. శ్రీధర్‌బాబు ఐటి శాఖ మంత్రిగా పదవీ రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాల్లో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సదర్భంగా మంత్రిని కార్పొరేటర్ కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోగుల వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హరిహర నాయక్ ఉన్నారు.

# రామగుండంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపినందుకు అభినందనలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నిలు జరిగేలా కృషి చేసినందుకు అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీని రామగుండం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని వారి ఛాంబర్‌లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ప్రధాన కార్యదర్శి గడప శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో ఇక్కడి గోదావరి సమీపంలోని చెత్త డంప్ యార్డును తొలగించాలని, గోదావరిఖని మెడికల్ కళాశాలలో అర్హులైన అభ్యర్థులకు వారధి విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా పారదర్శకంగా ఉద్యోగాల నియమాలు జరగాలని, ఉద్యోగాల నియామకాలు రోస్టర్ పద్ధతి ప్రకారం, మెరిట్ అండ్ పేపర్ నోటిఫికేషన్ ద్వారా డిస్ట్రిక్ కమిటీ ఎంపిక చేయాలని వారు అదనపు కలెక్టర్‌ను కోరారు.వీటికి అదనపు కలెక్టర్ సానుకూలంగాస్పందించారని మద్దెల దినేష్ తెలిపారు.




# గాయత్రి విద్యానికేతన్‌లో పుస్తక ప్రదర్శన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో నవతెలంగాణ పబ్లిషర్స్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు అంతా ముబైల్స్‌ని అతిగా ఉపయోగిస్తూ తమ తమ విద్యా సామర్థ్యాలను కొల్పోతున్నారని అన ఆనరు. తమ ప్రవర్తన విధానం మారి విపరీత పోకడలకు కారణం అవుతుందని అన్నారు. కానీ పుస్తకాలను చదవడం వల్ల విద్యార్థులకు విషయ పరిజ్ఞానంతోపాటు జ్ఞాపక శక్తి కూడా పెరిగి ఒక బాధ్యతాయుత పౌరునిగా రూపొందే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించాలనే ఆలోచన చేసిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని, నవ తెలంగాణ పబ్లిషర్స్ బాధ్యుతలను అభినందించారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, నవతెలంగాణ బుక్ హౌస్ జిల్లా ఇన్‌ఛార్జి పురుషోత్తం, సతీష్, జిల్లా ఇన్‌చార్జి అడ్వటైజ్‌మెంట్ ఎం.శోభన్, సిబ్బంది పి.విజయ్‌కుమార్, బి.ప్రవీణ్ కుమార్, హరి తదితరులున్నారు.

# రామగుండం ఎమ్మెల్యేకు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలిస్తే గోదావరిఖని రాంనగర్ అయ్యప్ప టెంపుల్‌లో 10,016 కొబ్బరికాయలు కొడుతానని మొక్కుకున్నట్లు కాంగ్రెస్ నాయకుడు కట్కు ధనుంజయ్ తెలిపారు. మొక్కుకున్న విధంగానే రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మొక్కును తీర్చుకునేందుకు ఈ నెల 20న ఉదయం 10గంటలకు సుమూహూర్తం ఉందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ హాల్ వద్ద రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి, పూలబొకే అందజేసి, ఈ కార్యక్రమాన్ని ఆహ్వానించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8మందికి జైలు శిక్ష

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో శుక్రవారం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ తనిఖీల్లో 13 మంది మద్యం సేవించి పట్టుబడగా, వారిని కోర్టులో ప్రవేశ పెట్టారు. అతిగా మద్యం సేవించిన ఎనిమిది మందికి 2వేల రూపాయల జరిమానాతోపాటు జైలు శిక్ష విధించారు. మరో ఐదు మందికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి మద్యం తాగకుండా ప్రయాణాలు చేయడంతో గమ్యాన్ని చేరే అవకాశం ఉంటుందని అన్నారు.

# బాలిక శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటుతో అవగాహన కార్యక్రమాలు



## కలెక్టర్ హనుమంతు జండేగా

**భువనగిరి ప్రభాతవార్త:**
బాలికా శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన సంబంధిత అధికారులతో సమావేశమై బాలిక శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటు, కార్యక్రమాలపై సమీక్షిస్తూ, జిల్లాలో 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా విద్యాలయాలు, మోడల్ పాఠశాలల్లో బాలికా శిశు సాధికారత క్లబ్బులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక సాధికారత క్లబ్బులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైర్మన్‌గా, మహిళా టీచర్ గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్‌గా ఉంటారని, 10 నుండి 12 మంది బాలికలు మెంబర్స్‌గా ఉంటారని, ఒక డాక్టర్, ఒక మహిళా కానిస్టేబుల్ లేదా షీ టీం ఉంటారని తెలిపారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందికర పిల్లల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం వారికి ఇబ్బందికరమైన పరిస్థితులు రాకుండా అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని, బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల వివరించాలని, బాలికలకు ఏర్పడే సమస్యల పట్ల ఎవరిని సంప్రదించాలనే విషయంపై అవగాహన కలిగించాలని తెలియజేస్తూ జెండర్, జీవన నైపుణ్యాల పట్ల అవగాహన కలిగించాడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ తెలిసేలా ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి అన్నపూర్ణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ నిర్మల జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫినో బ్యాంక్ పేరుతో సైబర్ మోసం

## మోసానికి గురై లబోదిబో మంటున్న రైతు

**పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**
పినో బ్యాంక్ పేరుతో సైబర్ నేరాలకుక పాల్పడుతూ మండలంలోని నారాయణగూడ గ్రామంలో రైతును మోసం చేసి రూ.10,000 డ్రా చేసుకొని ఉడయించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన స్థానికులు మోసపోయిన రైతు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మదాపురం గ్రామానికి చెందిన కమ్మంపాటి సందీప్ గత 8 నెలల క్రితం పినో బ్యాంక్ సీఎస్‌సిఐడీ నెంబర్ 150324417, అకౌంట్ నెంబర్ 20287325060 పేరుతో పనిచేసి కొన్నెలలు బ్యాంక్ సర్వీస్ చేసి వివిధ కారణాల చేత బ్యాంక్ నుండి సర్వీస్ ప్రొవైడర్‌గా తిరస్కరణకు గురయ్యాడు. కాగా తనకున్న చాకచక్యంతో ఇటీవల మోతె మండలంలోని పలువురిని ఈ బ్యాంకులో అకౌంట్ ఇప్పిస్తానని సైబర్ నేరాలకు పాల్పడి వాడి అకౌంట్ నుండి డబ్బులు డ్రా చేసి దొరొపోయి మరల వారి డబ్బులను వారికి ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. కాగా ఇదే విధంగా పినో బ్యాంక్ అధికారులు డీఆర్‌డీఏ అధికారులతో ఉన్న ఒప్పందం మేరకు గాజుల మల్కాపురం, చెట్ట ముకుందాపురం గ్రామాల్లో కొనసాగుతున్న సీఎస్‌సీల ద్వారా అధికారికంగా అకౌంట్లు చేస్తుండగా గమనించిన సందీప్ ఇదే అదునుగా బావించి మండల పరిధిలోని నారాయణగూడ గ్రామంలో గ్రామానికి చెందిన రైతు మందడి లక్ష్మీ నరసింహారెడ్డి అకౌంట్‌ను గత రెండు రోజుల క్రితం పరిశీలించి ఆయన అకౌంట్‌లో దాన్యం అమ్మిన డబ్బులు 1,38,000 ఉన్నట్లుగా గ్రహించి రైతుకు తెలియకుండానే పదివేల రూపాయలు డ్రా చేశాడు. రైతు సెల్ పోన్‌కి మెసేజ్లు రావడంతో ఆ మెసేజ్లను తొలగించి తనను వేరు గ్రామం వారు ఎకౌంట్‌లో చేయాలని పిలుస్తున్నారని మాయ మాటలు చెప్పి వెళ్లిపోయాడు. ఇది గమనించిన రైతు అన్నారం బ్రిడ్జి గ్రామం వద్ద ఉన్న ఎస్బీఐ బ్యాంకుకు వెళ్లి అకౌంట్‌లోని బ్యాలెన్సు విచారణ చేయించగా పదివేల రూపాయలు డ్రా అయినట్లు బ్యాంక్ వారు తెలిపారు. ఇది గమనించిన రైతు గ్రామానికి విచ్చేసి సైబర్ నేరానికి పాల్పడ్డ సమాచారాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులకు నాయకులకు తెలియజేసి లబోదిబోమనడంతో ఈ సైబర్ నేరగానికి పోన్ చేస్తే పోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని ఉన్నాడని రైతు తెలిపాడు. అతనిపై పోలీస్ పిర్యాదు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. కానీ ఎందుచేతనో పిర్యాదు పోలీస్ స్టేషన్‌లో ఇవ్వకపోవడం గమనార్హం ఇలాంటి సైబర్ నేరాలు పాల్పడకుండా గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలువురు అధికారులు తెలియజేస్తున్నారు. ఈ సైబర్ నేరాలపై పాల్పడుతున్న వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేసి చూడాల్సిందే..



# 30న జరిగే లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి



**హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త:**
డిసెంబర్ 30న జరగబోయే జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని 2వ అదనపు జిల్లా న్యాయమూర్తి అమరావతి అన్నారు. శు క్రవారం స్థానిక హుజూర్‌నగర్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహణ గురించి న్యాయవాదులు, పోలీసులు సిబ్బందితో, మీడియా మిత్రులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్‌నగర్ న్యాయస్థానం నుండి గత లోక్‌అదాలత్‌లో పెద్ద మొత్తంలో కేసులు రాజీ కావడానికి ప్రతి ఒక్కరు సహకరించారని అదే ఒరవడిని డిసెంబర్ 30న జరిగే లోక్‌అదాలత్‌ను అదేవిధంగా దిగి వ్జయంకు అందరు సహకరించాలని ఆమె కోరారు. రాజీ చేసుకోవడానికి అనుకూలమైన మద్యం తాగి వాహనాలు నడపటం, జూదం ఆడుతూ పట్టుబడటం, రోడ్డు ప్రమాదకారక కేసులు, చిన్న చిన్న ఘర్షణలు, కుటుంబ వివాద కేసులు, హుజూర్‌నగర్ కోర్టులో ప్రస్తుతం 9345 క్రిమినల్ కేసులు, ఆస్తికి సంబంధించి వివాదాల 3495సివిల్ కేసులు హుజూర్‌నగర్ అదనపు జిల్లా న్యాయస్థానం, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్నాయని అట్టి కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునే విధంగా కక్షిదారులను చైతన్యవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సీనియర్ సివి ల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్, న్యాయవాదులు జక్కుల నాగేశ్వరరావు, కాల్వ శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, చన గాని యాదగిరి, రామలక్ష్మా రెడ్డి, నాగేష్ రాథోడ్, ఎం. ఎస్. రాఘవరావు, సుంకరి ప్రదీప్తి, కోలా రమాదేవి, శ్రీనివాసులు రేణుకాదేవి, నట్టె సత్యనారాయణ, వెంక టేష్, కొట్టు సురేష్, వట్టికూటి అంజయ్య, పాలేటి శ్రీనివాసరావు, గోపీనాథ్, కమతం నాగారు ్జన, సైదాహుస్సేన్, వీరు, అడవిరాముడు, శ్రీనునాయక్, చల్లా కృష్ణయ్య, రవికుమార్, రమణారెడ్డి, హుజూర్‌నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, మేళ్లచెరువు, చింతలపాలెంల ఎస్ఐలు, కోదాడ రూరల్‌సిఐ, పలువురు జూనియర్, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది శ్యాంకుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులు దామోదర, పొంగులేటిని కలిసిన తీన్మార్ మల్లన్న

**బీబీనగర్, డిసెంబర్, 15 ప్రభాతవార్త**
వైద్య ఆరోగ్య శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దామోదర రాజ నర్సింహాను శుక్రవారం టి.పిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులుగౌడ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణా శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మిచెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెతో దద్దరిల్లిన సూర్యాపేట



**పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**
గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెతో సూర్యాపేట పట్టణం దద్దరిల్లింది మా సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా పోస్టల్ జేఏసీ ఆధ్వర్యంలో గ్రామీణ తపాల ఉద్యోగులు సమ్మె నిర్వహిస్తుండగా శుక్రవారం సమ్మెలో బాగంగా పట్టణంలోని తపాలా సూపరిడెంట్ కార్యాలయం ఎదుట వంట వార్పు కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా నలుమూల నుండి విచ్చేసిన 400 మందితో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీసుల పర్మిషన్‌తో సూపర్డెంట్ కార్యాలయం నుండి మేజర్ కల్నాన్ చౌరస్తా మొదలుకొని శంకర్ విలాస్ మీదుగా కొత్త బస్టాండ్ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేసి ఉన్నతాధికారులు అందించిన టర్మినేట్ లెటర్లను దగ్ధం చేసి చప్పట్లతో నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు మేజర్ కల్నన్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ రిటైర్డ్ పోస్టల్ పిఏ రామయ్య, మద్దతు తెలిపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 150 ఏళ్ల చరిత్ర కలిగిన పోస్ట ఆఫీస్ లో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని వెంటనే వారికి పర్మినెంట్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే అన్ని రకాల సౌకార్యలు కల్పించాలని ఈ సమ్మెకు సీఐటీయు పూర్తి మద్దతు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ జేఏసీ కన్వీనర్ జి నాగరాజు, చైర్మన్ రవి, నాయకులు మతిన్, లింగయ్య, పుల్లయ్య, పి. తిరుపయ్య, కరుణాకర్, లింగయ్య, గోవింద్, శ్రీకాంత్, అఖిల, దివ్య, శ్రీయాంక తదితరులు పాల్గొన్నారు.